కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 15, ఏప్రిల్ 2026 | 16 పేజీలు

మీసేవా పోర్టల్‌లో.. మన ఇసుక వాహనం..

# కంటికి కనిపించట్లే..!




జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా తలపెట్టిన అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సవ్యంగా కొన సాగించి, మూడు దఫాల్లో పూర్తి చేయాలన్న దృడ సంకల్పానికి మొదటి విడుతలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పేదలకు ప్రభుత్వం ఇస్తున్న సొమ్ములు సరిపడక.. అప్పులు, సప్పులు చేస్తూ.. నిర్మాణాలు కొనసాగిస్తున్నప్పటికి తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికి మైనింగ్ శాఖ కు.. రెవెన్యూ శాఖకు, పోలీస్ శాఖలకు మధ్యన సరైన దిశనిర్ధేశం, అవగాహన లేక ఇసుక రవాణలో అనేకమైన ఒడదొడ కలు ఎదురవుతుండడంతో కరీంనగర్ పాత జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ నిర్మాణాలు ఇంక నత్తనడకనే నడుస్తున్నాయి.

15రోజులుగా ఇసుక కోసం.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పడిగాపులు...

అక్రమ ఇసుక రవాణపై.. పోలీసుల ఉక్కుపాదం.. ఇండ్ల నిర్మాణం సాగేదెట్ల..?




## అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

విద్యతోనే సామాజిక మార్పు

2లో






## మీసేవా పోర్టల్ మన ఇసుక వాహనం

# కంటికి కనిపించట్లే

15రోజులుగా ఇసుక కోసం..

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల పడిగాపులు...

అక్రమ ఇసుక రవాణపై..

పోలీసుల ఉక్కుపాదం.. ఇండ్ల నిర్మాణం సాగేదెట్లా..?

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సవ్యంగా కొనసాగించి, మూడు దఫాల్లో పూర్తిచేయాలన్న దృఢసంకల్పానికి మొదటి విడుతలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పేదలకు ప్రభుత్వం ఇస్తున్న సొమ్ములు సరిపడక.. అప్పులు, సప్పులు చేస్తూ.. నిర్మాణాలు కొనసాగిస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మైనింగ్ శాఖకు.. రెవెన్యూ శాఖకు, పోలీస్ శాఖలకు మధ్యన సరైన దిశనిర్దేశం, అవగాహన లేక ఇసుక రవాణలో అనేకమైన ఒడదొడకలు ఎదురవుతుండడంతో కరీంనగర్ పాత జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ నిర్మాణాలు ఇంక నత్తనడకనే నడుస్తున్నాయి. అని లబ్దిదారులు ఇసుక దొరకక.. లబోదిబోమంటున్నారు.

కుటుంబలోనైన.. ప్రభుత్వంలోనైన.. అమ్మ అన్నం అయిన పెట్టాలి.. లేదా అడ్డుకొనైన తిననివ్వాలి.. అలాంటిది ఏదిలేకపోవడంతో ప్రభుత్వం రోజు రోజుకు కొత్త కొత్త నిబంధనలు పెడుతుండడంతో లబ్దిదారులు ప్రభుత్వ తీరుపై విసిగి వేసారిపోతున్నారు. మార్చి 31వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పంచాయితీ కార్యదర్శులు.. మండల అబివృద్ధి అధికారులు దృవీకరించి కూపన్‌లు ఇస్తే.. చట్టపరంగా ఇసుక లబ్దిదారులు కొనుగోలు చేసి తెచ్చుకునేవారు. ఈ అవకాశాన్ని కొంతమంది ఇసుకాసురులు వక్రమార్గం పట్టించడంతో ఇసుక అక్రమ రవాణ పెరిగిపోయిందని, పోలీస్ శాఖ కన్నెర్రచేయడంతో ఒక్కసారిగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడివోల దృవీకరణను రద్దుచేసింది. ఇది ఇలా ఉండగానే రాష్ట్ర ప్రభుత్వం " మన ఇసుక వాహనం " అన్న కొత్త పేరుతో మండల రెవెన్యూ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 1వ తేది నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు... ఇతరులు మీ సేవాకేంద్రాలలో మన ఇసుక వాహనం సైట్‌లో గానీ, ఆప్‌లో గానీ బుకింగ్ చేసుకోవాలని ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉత్తర కుమారుల ప్రగల్బాలు పలికాయి. దీనితో ఎక్కిడి చూసిన కరీంనగర్ జిల్లాతో పాటు ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలో పోలీస్ యంత్రాంగం ఇసుక అక్రమ రవాణపై ఉక్కుపాదం మోపుతున్నారు. దీనితో ఇసుక కోసం నీటి నుండి గడ్డమీదకు తీసిన చేపపిల్లల మాదిరిగా లబ్దిదారులు ఇసుక లభించక ఇండ్ల నిర్మాణం పూర్తికాక అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామాలలో గ్రామపంచాయితీ పెద్దల వద్దకు, రాజకీయ పార్టీల నేతల వద్దకు ఇసుక కోసం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు చక్కర్లు కొడుతున్నారు. అయినప్పటికి గత 15రోజులుగా ఒక్క ట్రాక్టర్ ఇసుక సంపాదించిన లబ్దిదారుడు కంటికి కనిపించడం లేదు. ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలు జరగాలని గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు లబ్దిదారులపై ఒత్తిడి తెస్తున్నారు.

**మీ సేవా కేంద్రాల చుట్టు ఇందిరమ్మ లబ్దిదారుల చక్కర్లు..**

ఎక్కడ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభించకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్దిదారులతో పాటు ఇతరత్ర నిర్మాణాలు చేసుకుంటున్నవారు ఇసుక కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారంగా మన ఇసుక వాహనం కోసం మీ సేవా కేంద్రాల వద్దకు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు 15రోజులుగా పడిగాపులు కాస్తున్న కరీంనగర్ జిల్లా పరిధిలో గానీ, హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న మీ సేవాకేంద్రాలలో ఒక్క ఇసుక ట్రాక్టర్ ఈ రోజు వరకు బుకింగ్ కాలేదు అంటే అతిశయోక్తి కాదు. ప్రజలు మీ సేవా కేంద్రాల చుట్టూ మండుతున్న ఎండలో తిరగలేక మీ సేవా కేంద్రాల వద్ద ఉదయం



8గంటలకే వెళ్లి కేంద్రాల వద్ద కుర్చుంటున్నారు. అయినప్పటికి 15రోజుల్లో ఒక్క ఇసుక ట్రాక్టర్ కూడా ఫలానా లబ్దిదారునికి వచ్చిందన్న దాఖలాలు లేదని లబ్దిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కొద్ది రోజుల క్రితం వరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వందశాతం మరుగుదొడ్ల పథకంలో లాట్రిన్‌లు, బాత్రూమ్‌లు నిర్మించుకోవడానికి 2వేల నుండి 3వేల రూపాయలకు ఒక ఇసుక ట్రాక్టర్ హుజురాబాద్ నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా లభించేది. అలాంటిది రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ప్రజలకు ఇండ్ల నిర్మాణం కోసం పెడుతున్న నిబంధనలకు ఎక్కడ పొంతన లేకపోవడంతో ప్రజలు విసిగివేసారి పోతున్నారు.

**చివరి దశలో.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం..**

**ఇసుక కోసం ఎదురుచూపులు..**

రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 30శాతం వరకు పూర్తి అయిపోయి గృహప్రవేశాలు జరుగుతున్నాయి. మరో 60శాతం ఇండ్లు స్లాబ్‌లు పడి ప్లాస్టరింగ్ కోసం లాట్రిన్, బాత్రూమ్‌ల కోసం ఇసుక లేక ఎదురుచూపులు చూస్తున్నారు. ప్రభుత్వం స్థానికంగా ఉన్న అధికారులతో లబ్దిదారుల వాస్తవికమైన స్థితిగతులను పరిగణలోకి తీసుకుని గ్రామ కార్యదర్శి, ఎంపిడివో.. అవసరమనుకుంటే ఆర్డివో అనుమతులతో కూడిన దృవీకరణ పత్రాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అందజేసి ఆ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయవల్సిన బాధ్యత స్థానిక అధికార పార్టీ నేతలపైన, అధికారులపైన ఉందని ప్రజలు వాపోతున్నారు. ఎక్కడ చూసిన మీ సేవ కేంద్రాలలో మన ఇసుక వాహనం బుకింగ్ కాక, బడా బడా కాంట్రాక్టర్లు పెద్ద పెద్ద సంపన్నులు, ప్యాలెస్‌లు నిర్మించుకునేవారికి మీ సేవా కేంద్రాలలో ఇసుక రీచ్ పాయింట్‌లు పెద్ద పెద్ద టిప్పర్లు 24చక్రాల లారీలకు మాత్రమే కంప్యూటర్‌లో తెరుచుకుంటున్నాయని, ఇందిరమ్మ ఇండ్లను నమ్ముకున్న గరీబోళ్లకు ఒక్క ఇసుక ట్రాక్టర్ దొరకడంలేదంటే.. ప్రభుత్వానికి పేద ప్రజలపైన ప్రేమ ఉందా..? లేదా..? వారే ఆత్మవలోకనం చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అదునుచూసి.. ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు..**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం మీ సేవా కేంద్రాలలో బుకింగ్ చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఒక్క వజ్రాయుదం పోలీస్ యంత్రాంగానికి చిక్కడంతో వారి మీద ఉన్న అపవాదులు పటపంచేలు అయిపోవాలంటే అక్రమ ఇసుక రవాణపై ఇదే అదునుచూసి జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలోని పోలీస్ యంత్రాంగం అక్కడక్కడ పలు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పగలు, రేయి అనే తేడా లేకుండా ఇసుక రవాణపై ఉక్కుపాదం మోపుతున్నారు. దీనితో సంపన్నులకు ఇబ్బంది లేకుండా పోయింది. పెద్ద పెద్ద నిర్మాణాలు చేసే వారు హైదరాబాద్‌లాంటి మహనగరంలో వెబ్‌సైట్ డెవలపర్‌ల సహకారంతో నిమిషాలలో టిప్పర్లు, లారీలు బుక్ చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేవారు ఆకాశానికి చూస్తూ నిట్టురుస్తున్నారు. ఇప్పటికైన కరీంనగర్ జిల్లా నాయకులు, అధికార యంత్రాంగం నిజమైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు వారు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ఒక్కొక్క కుటుంబానికి రెండు నుండి 10ట్రాక్టర్ల మేరకు అవసరం ఉండడంతో అలాంటి వారికి జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల దృవీకరణ పత్రాలతో లబ్దిదారులకు ఇసుక లభించే సౌకర్యం కల్పించాలని పేద ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మన ఇసుక వాహనం ప్రస్తుత పరిస్థితుల్లో సంపన్నుల ఇసుక వాహనంగా మారిపోయింది.

## అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**విద్యతోనే సామాజిక మార్పు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త; బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి , రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని చొప్పదండి ఎమ్మెల్యే, జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే,కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, ఉన్నత అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని.. ఖండాలు సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మేధావిగా పేరుగాంచారన్నారు. సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్.. నా సేవలు నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి సేవలందించారన్నారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి,అన్ని వర్గాలకు మేలు చేసేలా భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. పిల్లలను కూడా అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వానికి సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు. కేబినెట్లో నలుగురు దళిత మంత్రులు ఉన్నారని.. స్పీకర్, డిప్యూటీ సీఎం గా దళితులే ఉన్నారని.. కరీంనగర్ జిల్లాలో ముగ్గురం దళిత ఎమ్మెల్యేల ఉన్నామని.. మమ్మల్ని సంప్రదిస్తే అండగా ఉంటామని పేర్కొన్నారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్ప అని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ ఫలాలకు అంబేద్కర్ కృషే కారణమన్నారు. ప్రజలు , సంఘాల నాయకులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంబేద్కర్ జీవిత చరిత్ర చదవాలని యువతకు సూచించారు. సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన మాటలు ఎడ్యుకేట్ ఆర్గనైజ్ నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లో, స్కాలర్షిప్ తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం , చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన అంబేద్కర్ ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని.. కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న అతని ఇంటిని దేశంలోనే పెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారన్నారు. కేంద్ర న్యాయ, కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మెన్, ,మేయర్, డిప్యూటీ మేయర్,ఆర్డీవో మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## యశోదలో 29 ఏళ్ల మహిళకు పునర్జన్మ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ వైద్య బృందం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న 29 ఏళ్ల మహిళా రోగి ప్రాణాలను వివిఈసీఎంవో(వెనోఆర్టీరియల్ ఎక్స్ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేషన్) చికిత్స ద్వారా కాపాడినట్లు క్రిటికల్ కేర్ వైద్యుడు ఎం.కార్తిక్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ యశోద ఆసుపత్రిలో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..సదరు మహిళను రాత్రి సమయంలో అత్యంత విషమ స్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆమె సెప్టిక్ షాక్ కారణంగా తీవ్రమైన గుండె వైఫల్యానికి లోనయ్యారు. ఆమె రక్తపోటు ప్రమాదకర స్థాయికి పడిపోయింది. రోగి పరిస్థితి తీవ్రతను గమనించిన డా. ఎం.వి. రావు మార్గదర్శకత్వంలో, క్రిటికల్ కేర్, కార్డియోథొరాసిక్, పల్మనాలజీ విభాగాల వైద్యులు వెంటనే ఆమెకు ఈసీఎంఓ చికిత్సను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈసీఎంఓ అనేది గుండె, ఊపిరితిత్తుల పనిని తాత్కాలికంగా భర్తీ చేసే ఒక ప్రత్యేక యంత్రం. ఇది శరీరం నుండి రక్తాన్ని తీసుకుని, అందులో ఆక్సిజన్‌ను కలిపి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి తిరిగి శరీరంలోకి పంపిస్తుంది. ఈ ప్రక్రియతో దెబ్బతిన్న గుండె,ఊపిరితిత్తులకు విశ్రాంతి దొరుకుతుంది. అదే సమయంలో వైద్యులు అందించే యాంటీబయోటిక్స్ వంటి ఇతర చికిత్సలు ఇన్ఫెక్షన్‌ను తగ్గించడానికి తోడ్పడతాయి. ఈసీఎంఓ యంత్రం సహాయంతో ఆరు రోజుల పాటు నిరంతర పర్యవేక్షణలో ఉంచిన తర్వాత, రోగి గుండె పనితీరు మెరుగుపడింది. దీంతో వైద్యులు ఈసీఎంఓను తొలగించారు. అనంతరం ఆమె పూర్తిగా కోలుకోవడంతో స్థిర స్థితిలో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారనీ పేర్కొన్నారు.ఈసీఎంఓ వంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు కేవలం కొన్ని ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను సరైన సమయంలో ఇటువంటి సదుపాయాలు ఉన్న ఆసుపత్రికి తరలించడం వారి ప్రాణాలను కాపాడడంలో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రెస్ మీట్ యశోద హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..




**పేరు మార్పు**

నా పేరు చెన్న రాములు, తండ్రి పేరు రాజయ్య , నివాసం: కొల్వాయి గ్రామం, బీర్పూర్ మండలం, జగిత్యాల జిల్లా. గతంలో నా పేరు "చెన్న రామయ్య"గా ఉండేది. కానీ ప్రస్తుతం అందరూ నన్ను "చెన్న రాములు" అని పిలుస్తుండటం వల్ల, నా ఆధార్ నంబర్ (657558230873) గుర్తింపులో ఉన్న పేరు ప్రకారం పాత పేరు చెన్న రామయ్య నుండి చెన్న రాములుగా మార్చుకున్నాను. ఇకపై నా పేరును అన్ని వ్యవహారాల్లోనూ చెన్న రాములు గా గుర్తించగలరని మనవి.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి డి.శ్రీధర్ బాబు

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథనిలోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంథని నియోజకవర్గ పరిధిలోని సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు, గ్యాస్ స్టౌ పంపిణీ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో మహాలక్ష్మి పథకం క్రింద డిసెంబర్ 9 నుంచి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రారంభించామని, ఇప్పటి వరకు 290 కోట్ల పైగా జీరో టికెట్స్ మహిళలకు జారీ చేయడం జరిగిందని, మహిళలు 10 వేల కోట్లకు పైగా డబ్బులు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. మంథని డిపో నుంచి మహిళలు చేసిన ఉచిత ప్రయాణాల వల్ల దాదాపు 67 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు నేడు అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్, గ్యాస్ స్టవ్ లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. సెల్ ఫోన్ ద్వారా సాంకేతికతంగా మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించే




అవకాశం ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్ణీత కాలంలో పనులు పూర్తయ్యే విధంగా కలెక్టర్ ప్రత్యేక చూపాలని మంత్రి సూచించారు. మే నెల తర్వాత మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లు చేరుతాయని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎవరైనా రూపాయి వసూలు చేయాలని చూస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు బిల్లులు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపు చేయడం జరుగుతుందని, ఎటువంటి సిఫార్సు నడవదని ఎవరికి ఇవ్వవద్దని మంత్రి పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరమే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం గ్రూప్ 1 , గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, పోలీస్ , విద్యా,వైద్య, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలో వివిధ పరీక్షలు విజయవంతంగా నిర్వహించి 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో వడ్డీ లేని రుణాల కింద మహిళా సంఘాలకు ఒక్క రూపాయి కూడా రాలేదని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రెగ్యులర్గా మహిళా సంఘాలకు వడ్డీ సొమ్ము పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా నేడు పెద్దపల్లి లో విహబ్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. పిల్లలకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలతో చదువుకోవాలనే లక్ష్యంతో అడవి సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తున్నామని అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన



సమయంలో చాలా మంది బాధితులను ఆసుపత్రిలో జాయిన్ చేయడానికి ముందుకు రావడం లేదని, దీనిని నివారించేందుకు ప్రభుత్వం రహా వీర్ పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో జాయిన్ చేస్తే 25 వేల రూపాయల ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేస్తే చికిత్స కోసం లక్షన్నర వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రామ్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట




ముత్తారం, ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని రుచిత బాంకెట్ హాల్‌లో మిత్రుడు, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ దుమ్ముని లక్ష్మణ్ మణెమ్మల కుమారుడు మనీష్ వర్మ సుమనశ్రీ దంపతుల కుమారుడు అథర్వ్ జన్మదిన వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రాజా గౌడ్, రమేష్ తదితరులున్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా భీమ్ ర్యాలీ

### రాజ్యాంగ పరిరక్షణకై దళిత బహుజనుల గర్జ న

పెద్దపల్లి, ప్రభాతవార్త:

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రాజ్యాంగ రక్షణ కోరుతూ భారీ భీమ్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జెండా మసీదు నుండి అయ్యప్ప దేవాలయం వరకు కొనసాగిన ఈ ప్రదర్శనలో వివిధ గ్రామాల నుండి ప్రజలు, అంబేద్కర్ అభిమానులు స్వచ్ఛందంగా, భారీ ఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు కల్లపెల్లి అశోక్ మాట్లాడుతూ, ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా గుర్తించి, సామాజికవేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో దళిత బహుజనులపై దాడులు, అత్యాచారాలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో అందరూ ఐక్యమై కుల నిర్మూలన కోసం పాటుపడాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ చట్టాలను మారుస్తూ, రాజ్యాంగాన్నే నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా రిజర్వేషన్లను దూరం చేస్తున్నారని, తక్షణమే ప్రైవేట్ రంగంలో కూడా ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్, ఎస్సీ ఎం.ఎస్ హాస్టల్, నూతన గ్రంథాలయాన్ని నిర్మించాలని, అలాగే ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు, అట్రాసిటీ కేసులకు సంబంధించిన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీపెల్లి రవీందర్, బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జనగామ నర్సింగ్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సురేందర్ సన్నీ, రామలక్ష్మి, దొమ్మటి సది, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రవణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, స్వరోస్ జిల్లా నాయకులు సురేందర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, కెవిపిఎస్ నాయకులు నవీన్, వినీత్, అజయ్, ఎస్. అరవింద్, ఎస్. శశిధర్, వరుణ్ లతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న యువతి

రామగిరి ప్రభాతవార్త



గుజరాత్ రాష్ట్రంలోని రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీలో డిగ్రీ చదువుతున్న పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగెపల్లి గ్రామానికి చెందిన గద్దల శంకర్ కూతురు లక్ష్మీప్రసన్న అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ గౌరవాన్ని దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించడం విశేషంగా నిలిచింది. లక్ష్మీప్రసన్న చదువులో కృషి, పట్టుదలతో ముందుకు సాగి ఈ ఘనతను సాధించారు. యూనివర్సిటీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ఆమెకు గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ తో పాటు గ్రామస్తులు లక్ష్మీప్రసన్నను అభినందించారు.




## ఓసిపి5లో అంబేద్కర్ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాత వార్త:



సింగరేణి ముస్లిం మైనారిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఆర్జీవన్‌లోని ఓసిపి5 ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన స్ఫూర్తి సభలో మూడు ముఖ్య తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. మొదటి తీర్మానంగా అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని నిర్ణయించారు. రెండవ తీర్మానంగా అంబేద్కర్ స్ఫూర్తితో పౌర ప్రజా సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని తీర్మానించారు. మూడవ తీర్మానంగా వెనుకబడిన వర్గాల కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. వివిధ మైన్స్, విభాగాల నుంచి హాజరైన ప్రతినిధులు అంబేద్కర్ ఆలోచనల ప్రాముఖ్యతను వివరించి స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఉద్యోగ సంఘాల నాయకులు సయ్యద్ సోహెల్, కాసిం, ఖాజా, అజీమ్ పాషా, అఫ్సర్ పాషా, యాకుబ్ పాషా, ముస్తఫా, అఫ్సర్ మొహమ్మద్, కుర్షిద్, బేగ్, ఉస్మాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి సంఘం చేయూత

గోదావరిఖని, ప్రభాతవార్త: గుండెపోటుతో ఇటీవల మరణించిన ఫోటోగ్రాఫర్ కొయ్యడ శ్రీనివాస్ కుటుంబానికి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. సంఘ సభ్యుల నుంచి సేకరించిన ..31,600ను పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కిసాన్ వికాస్ పత్రం బాండ్ల రూపంలో పెట్టుబడి పెట్టారు. మొత్తం రూ.62,000 విలువగల బాండ్లను ఇద్దరు పిల్లల పేర్లపై మంగళవారం అందజేశారు. అదనంగా 25 కిలోల బియ్యం, అలాగే నిత్యావసరాల కోసం రూ. 2,000 నగదును కూడా అందించారు. ఈ సహాయాన్ని ఎర్ర ఆంజనేయులు, మహర్షి కలర్ ల్యాబ్ శ్రీనివాస్ అందజేశారు. కుటుంబ సభ్యులు ఈ సహాయంపై సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



# డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై.అనూప్ రావు లు పాల్గొని మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు. అంబేద్కర్



అందించిన రాజ్యాంగం ద్వారా అందిపుచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి గొప్పదని, సమానత్వం స్వేచ్ఛ విలువలు రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎనలేని కృషి చేశారని సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. యువత విద్యను సాధనంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతిపరుడు కీలకపాత్ర పోషించాలని తెలిపారు రాజ్యాంగం ద్వారా నేర్పడిన ప్రభుత్వ పథకాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కమిషనర్ రవీందర్, తహసిల్దార్ కృష్ణ చైతన్య, పలువురు కౌన్సిలర్లు, వివిధ హోదాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ యువజన సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు




## కట్లకుంటకు కీర్తి తెచ్చిన అనుష్క

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు మాదాసు అనుష్క తన కష్టంతో, పట్టుదలతో ఇంటర్మీడియట్‌లో 991 మార్కులు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఆదర్శ కళాశాల, మేడిపల్లిలో చదువుతున్న అనుష్క గల్ఫ్‌లో కష్టపడుతున్న తండ్రి గంగాధర్, సేవా రంగంలో ఉన్న తల్లి సంతానంగా, చిన్నప్పటి నుంచి కృషి చేస్తూ ఎదిగింది. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్లకుంటలో చదివిన అనుష్క, గ్రామ పాఠశాల నుంచే ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలిచింది. అంబేద్కర్ జయంతి రోజున ప్రత్యేక సన్మానం అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, గ్రీన్ ఇండియా చాలెంజ్ కింద కట్లకుంట మాల సంఘం అధ్యక్షులు ధారా తిరుపతి, అనుష్కకు మొక్కను బహుమతిగా అందించి ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ గోకల సుమలత రంజిత్ గారు అనుష్కను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జిల్లా అధ్యక్షులు గోపి, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు పలువురు ప్రముఖులు మాదాసు ఉమరవి, ద్యావన పెల్లి ప్రసాద్, బిరుదు రాజు అశోక్ రాజు, తోగరి హరీష్, తీపి రెడ్డి ఆనంద్ రెడ్డి, మెదిని రవి, బత్తుల రాజేందర్, ముగాల రాజేందర్, ధార రవి తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉచిత నేత్ర పరీక్షలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికిని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల లయన్స్ క్లబ్ వారిసౌజన్యతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు 100 మంది హాజరై వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మకిలి దాసు, ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి నుండి వచ్చిన టెక్నీషియన్ ప్రభాకర్ 50 మందికి కంటి శుక్లాలను గుర్తించి ఉచిత కంటి శస్త్ర చికిత్స కొరకై రేకుర్తి కంటి దవాఖానకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, ప్రధాన కార్యదర్శి ధూమల ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు ఆంజనేయులు, ప్రవీణ్ రావ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రహీం, కోశాధికారి అందె.అశోక్, గౌరవ అధ్యక్షులు చింతకింది లక్ష్మీ పతి, కార్యవర్గ సభ్యులు ఎండి రఫీ, చిరు మల్ల వజ్రలింగం, జంగిలి గంగ నరసయ్య, పాలెపు రమేష్, ధూమల అనిల్ కుమార్, ఎల్మలపల్లి చిరంజీవి, మెట్టు ప్రకాష్, కొట్టూరి వేణు, పల్లికొండ సాయి లు, లయన్స్ క్లబ్ జగిత్యాల ప్రెసిడెంట్ వడ్లగడ్డ శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామర్ల శ్రీహరి, ఎం సి డి సి తాటిపాముల వినోద్ కుమార్, కే మల్లేశం,డి దేవదాస్, కుందారపు జలంధర్, చైతన్య డైరీ ఫామ్, గంగభవాని రైస్ మిల్లయన్ మే న్నేని కిరణ్ రావు, పుల్ల మహేష్, లయన్ పోతు గణేష్, మాజీ సర్పంచ్ దావనపెల్లి అభిలాష్, ఎం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## పురాణ శ్రవణమే పంచ ఋణాల నుండి విముక్తి మార్గం

**- వరాహ మహాపురాణ సప్తాహం రెండవ రోజు విశేషాలు**

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞంలో భాగంగా"శ్రీ వరాహ మహాపురాణ సప్తాహం" రెండవ రోజు కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో విశేషంగా సాగింది.ఈ సందర్భంగా శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ ఒక గంభీరమైన సత్యాన్ని స్పష్టం చేశారు !!పురాణ కథలను శ్రద్ధగా వినడం ద్వారా మనిషి తన జీవితంలో ఉండే పంచ ఋణాలైన దైవ ఋణం, పితృ ఋణం, మనుష్య ఋణం, భూత ఋణం, ఋషి ఋణం నుండి విముక్తి పొందగలడన్నారు.మనిషి జన్మించిన వెంటనే ఈ పంచ ఋణాలతో జీవితం ప్రారంభమవుతుందని, వాటి పరిహారం కోసం ధర్మాచరణ, సేవాభావం, సత్సంగం ఎంతో అవసరమని ఆయన వివరించారు. ముఖ్యంగా పురాణ శ్రవణం మనసును శుద్ధి చేసి, ఈ ఋణాల నుంచి విముక్తి పొందే దారిని చూపుతుందని హృదయాన్ని హత్తుకునేలా చెప్పారు. ఈ ప్రవచనం విన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయి, తమ జీవితాన్ని ధర్మమార్గంలో నడిపించాలనే సంకల్పంతో వెళ్లడం ప్రత్యేకంగా కనిపించింది. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ పడిగెల పవన్ కుమార్, నిర్వాహకులు పిన్నంశెట్టి భానుమూర్తి, బోగ శ్రీధర్, వనపర్తి చంద్రమోహన్,దొంతుల సుందర వరదరాజన్, వొటారి చిన్నరాజన్న, రుద్ర సుధాకర్, శక్కరి అశోక్ , గుండేటి బృగుమహర్షి, కోటగిరి నారాయణ, ఎనుగందుల శ్రీనివాస్, ఎనుగందుల రాజేంద్రప్రసాద్, మేడి లక్ష్మీ మకాంత్ , కమటాల భాస్కర్ తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

గత కొంతకాలంగా కోరుట్ల పట్టణంలోని వ్యాపారవేత్తలను చంపుతానని బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న విత్తనాల నాగరాజు అను రౌడీ షీటర్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్టుపల్లి డిఎస్పి ఏ. రాములు ఆధ్వర్యంలో మంగళవారం కోరుట్ల పట్టణంలో అరెస్టు చేసి రిమాండ్కు తరలించిన్నట్లు కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి లు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కూడా విత్తనాల నాగరాజు పై రెండు మర్డర్ కేసులు, ఎక్స్ట్రాక్షన్ కేసులు నమోదు కాబడినవని, ఇతనిపై గతంలో పీడీ యాక్ట్ కూడా నమోదు చేసి జైలుకు పంపించనైనదన్నారు. ఈ కేసులో అరెస్టు చేసిన కవిత్తనాల నాగరాజు తో పాటు మరొక నిందితుడు కూడా ఉన్నట్లు ఆ దర్యాప్తులో తెలిసిందని, ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని, తొందర్లోనే అతని పట్టుకుని అరెస్టు చేస్తామన్నారు. వీరిద్దరే కాకుండా ఇంకా ఎవరైనా ఉంటే కూడా వారిని కూడా రిమాండ్ చేస్తామని, ఈ కేసుని చాలా మైనేట్గా దర్యాప్తు చేస్తున్నామన్నారు. విత్తనాల నాగరాజు అనే రౌడీషీటర్ తో కానీ ఇతని సహచరులతో కానీ ఎవరైనా సంబంధాలు కలిగి ఉండి వారితో తిరిగిన ప్రతి ఒక్కరిపై ప్రత్యేక నిఘా పెట్టి వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోబడునని, ఎవరైనా ఎవరినైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడి బలవంతపు వసూలు చేస్తే వారిపై చట్టపరంగా చాలా కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.

## పేదల గృహ స్వప్నానికి ప్రభుత్వం తోడ్పాటు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్లలోకి అడుగుపెడుతున్న కుటుంబాలతో కలిసి ఆనందాన్ని పంచుకున్న ఆయన, పలు కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా వేలాది కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని అనుభవిస్తున్నాయని తెలిపారు. "ప్రతి కుటుంబానికి ఒక సురక్షిత గృహం" అనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావు కు ఎల్లమ్మ బోనాల పండుగ ఆహ్వాన పత్రిక అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ నక్కలగుట్ట ప్రాంతంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఈ నెల 22 నుండి 29 వరకు నిర్వహించే బోనాల పండుగ జాతర మహోత్సవ వేడుకల కరపత్రాలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకు కౌండిన్య గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమ వేడుకల్లో పాల్గొనాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు ఆహ్వాన పత్రికను అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, పలువురు కౌన్సిలర్లు, కౌండిన్య గౌడ సంఘం నేతలు విజయ్, లవ కుమార్, శంకర్, రవి, ప్రభాకర్, శేఖర్, అశోక్, సురేష్, సత్యం, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల పట్టణంలోని ఐ. బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనానికి సర్వం సిద్ధం

## ధర్మరక్షణలో ఖితుంగూర్ఖి సర్పంచ్

## గ్రామస్తులు యువత ముమ్మర ప్రచారం

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని బీర్ పూర్ ఉప మండల పరిధిలోని తుంగూర్ గ్రామంలో ఈరోజు సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి తుంగూర్ గ్రామం ఆధ్యాత్మిక వేదికకు సర్వం సిద్ధంగా ఉంది. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో బీర్ పూర్ ఉప మండల పరిధిలో ఒక అద్భుతమైన కార్యానికి శ్రీకారం చుట్టరు.ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తుంగుర్ గ్రామ సర్పంచ్ అర్కకోట రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు, హిందూ సమ్మేళన నాయకులు జలంధర్ మధు కుమార్ ఆచార్యులు ,మల్లేష్ మరియు స్థానిక యువకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కృషి చేస్తున్నారు." హిందూ సమ్మేళనం" కార్యక్రమం కేవలం ఒక ఆధ్యాత్మిక వేడుకగానే కాకుండా, గ్రామస్తుల ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తోంది.ఈ కార్యక్రమ విజయం కోసం తుంగుర్ గ్రామ సర్పంచ్, హిందూ సమ్మేళన సభ్యులు యువకులు చూపిస్తున్న చొరవ అభినందనీయం. తమ గ్రామాన్నే కాకుండా, చుట్టుపక్కల గ్రామాలను సైతం చైతన్యపరుస్తూ వారు చేస్తున్న కృషి ఒక సామాజిక బాధ్యతగా కనిపిస్తోంది. ముఖ్యంగా తుంగుర్ వంటి గ్రామాల్లో సర్పంచ్ స్వయంగా రంగంలోకి దిగి, యువతను ఉత్సాహపరుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించడనికి ప్రోత్సహించడం ధర్మరక్షణకు కృషి చేయడం వారి నిబద్ధతకు అద్దం పడుతోంది.యువశక్తి ధర్మ రక్షణ కు హిందూ సమ్మేళన సభ్యులుసర్పంచ్ పిలుపుతో తుంగుర్ గ్రామ యువత, హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం ధర్మం కోసం మరియు గ్రామాభివృద్ధి కోసమే తామంతా పని చేస్తున్నామని వారు నిరూపిస్తున్నారు. ప్రతి గడపకూ ఆధ్యాత్మిక వెలుగులు పంచాలనే ఈ నాయకుల తపనను స్థానిక ప్రజలు వేనోళ్ల కొనియాడుతున్నారు."పదవి అంటే అధికారం కాదు.. బాధ్యత అని నిరూపిస్తు హిందూ సమ్మేళనం సభ్యులు , హిందూ సమ్మేళన విజయవంతం చేయడానికి సహకరిస్తూ కృషి చేస్తున్న తుంగుర్ సర్పంచ్ మరియు బృందానికి జేజేలు!" అంటూ ప్రజలు కొనియడుతున్నారు.



# నేడే తుంగూర్ గ్రామంలో భారీ హిందూ సమ్మేళనం

## ముఖ్య అతిథిగా ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శ్రీ శిల్పా దీదీ రాక

## భక్తజనులందరూ పాల్గొనాలని

## హిందూ సమ్మేళన సమితి పిలుపు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ ఉప మండల పరిధిలోని తుంగూర్ గ్రామంలో ఈ రోజే భారీ "హిందూ సమ్మేళన" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈరోజు సాయంత్రం నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సర్వం సిద్ధమైనదని గ్రామాల్లో హిందూ ధర్మ రక్షణ, ఐక్యత మరియు సాంస్కృతిక విలువలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈరోజు సాయంత్రం 4 గంటలకు తుంగూర్ గ్రామంలోని ఖి.ఖి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమ్మేళనంలో భాగంగా వేద పండితులచే హనుమంతునికి అత్యంత ప్రీతికరమైన "ఆంజనేయ స్వామి తమలపాకుల అర్చన" నిర్వహించబడుతుంది. అనంతరం మారంపెల్లి వంశీ బృందం చేత సాంస్కృతిక ప్రదర్శనలు, భక్త భజన మండలి వారిచే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి సదాహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శ్రీ శిల్పా దీదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే అఖిల భారత హిందూ జాగరణ మంచ్ సంఘటన మంత్రి శ్రీ పెడబల్లి దేవేందర్ గారు ప్రధాన వక్తగా విచ్చేసి ధార్మిక ప్రసంగం చేయనున్నారు.ఈ సమ్మేళనానికి బీర్పూర్, నర్సింహులపల్లె, ఇంద్రనగర్, తుంగూర్, కందెనకుంట, కొల్వాయి, చిన్నకొల్వాయి, కొమన్‌పల్లి, రేకులపల్లి తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి (బీర్పూర్ ఉప మండలం) ప్రతినిధులు కోరారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరికీ ఖిఅన్నప్రసాదంఖి వితరణ ఉంటుందని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేద్దాం

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ హరిత పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి ృ, పాల్వాయి హరీష్ బాబు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్రే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రె ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి.అహ్మద్, కుల సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ సేవా సంఘం, లుంబిని దీక్ష సేవా సభ్యులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం, దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక, న్యాయ, రాజకీయ రంగాలలో సమన్యాయం జరగాలని ఆకాంక్షి ంచిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య కు ప్రాధాన్యతనిచ్చారని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షి ంచారని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్క భారతదేశానికి మాత్రమే గొప్ప కాదని, ప్రపంచ దేశాలు సైతం అంబేద్కర్ ఆలోచనలపై దృష్టి సారిస్తున్నాయని, అంతటి మేధావి భారత దేశ పౌరుడు కావడం గర్వంగా ఉందని తెలిపారు. యువత విద్యపై దృష్టి పెట్టి ఉన్నత రంగాలలో రాణించాలని, అప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాదని, సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, అంటరానితనం నిర్మూలన, సోదర భావం, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడని, అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అనంతరం అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రలపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాలకు సంబదించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి అశోక్, జిల్లా అధికారులు, నాయకులు సుగుణక్క, శ్యామ్ నాయక్, కుల సంఘాల ప్రతినిధులు దుర్గం తుకారాం, అశోక్, కేశవరావు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు ప్రశాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల టిఎన్జీఓ భవన్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




భారత రాజ్యాంగ సృష్టి కర్త, భారతరత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా టిఎన్జీఓల సంఘ భవనం లో జిల్లా అద్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీఓ లు అంబేద్కర్ చిత్రపతానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతులు, జాతీయ న్యాయవాది, రాజకీయ వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా. బిఆర్. అంబేద్కర్ కృషి వలననే ఈ రోజు భారతదేశం ప్రపంచంలోనే పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ గా పిలువబడుతుందని, వారి ఆశయాలను మనమందరం కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో నడవాలని, భారత జాతి నిర్మాణం లో ఆయన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా నాయకులు సాహెద్ బాబు, రవిచంద్ర, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హరి ప్రసాద్, ప్రమోద్, శ్రీనివాస్, గణేష్, మమత, ఇంద్రజ, అరుణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20న జరిగే బహిరంగ సభకు బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరు కానున్నారని,ఇట్టి సభ విజయవన్నత చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.మెటుపల్లి పట్టణ శివారు వీఆర్ఎం గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈసమావేశాన్ని జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు నిర్వహించగా..కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,ఎంఎల్సీ ఎల్.రమణ లు హాజరై కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఈసందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు వేర్వేరుగా మాట్లాడుతూ..ఈనెల 20వ తేదీ సోమవారం రోజున జగిత్యాల మినీ స్టేడియంలో నిర్వహించనున్న కేసీఆర్ సభ ఎంతో ప్రాధాన్యత కలిగినదని,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ సమక్షంలో చేరుతున్న తరుణంలో,బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూర్చేదిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. అలాగే పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించి,నియోజకవర్గంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులకు మార్గదర్శ్న చేశారు. కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతా లను తీసు కెళ్లాలని సూచించారు.ఇట్టి సమావేశం లో నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ,పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను కొనసాగిస్తూ రాబోయే రోజుల్లో మరింత శక్తివంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈసమావేశంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు,సర్పంచులు, ఉప సర్పంచులు,కౌన్సిలర్లు, యూత్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేడ్కర్

**డివిజన్ పరిధిలో ఘనంగా అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు.**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.**





**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** భారత సమాజాన్ని వునర్నిర్మించాలని,నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెటుపల్లి పట్టణంతో పాటు,డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ పార్కులో ఎమ్మెల్యే సంజయ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వల్లే సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేడ్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పిం చారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని,అట్టి మహనీయుని ఆశయ సాధనకు మనమంతా పాటుపడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని,సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక,కుల వివక్షతను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేశాడని కొనియాడారు.అలాగే పట్టణంలోని అరపేట,మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్, వెల్లుల్ల, జగ్గాసాగర్, మెట్ల చిట్టాపూర్,-ఎద్దాపూర్, బండ లింగాపూర్ గ్రామాల్లో అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు,సర్పంచ్ లు అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఆత్మకూర్ లో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.బండ లింగాపూర్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రాం ల విగ్రహాలను ఎమ్మెల్యే సంజయ్ ఆవిష్కరించారు ఈకార్యక్రమాల్లో డిఎస్సీ రాములు,మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు,బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ల శ్రీధర్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి,అంబేడ్కర్ సంఘం నాయకులు మ్యాకల తుకారాం,బత్తుల నరేశ్,గోరుమంతుల సురేం దర్,నాయకులు వుప్పాల లింబాద్రి,కొమిరెడ్డి లింగారెడ్డి,రాచమల్ల సురేష్, ఎండి షాకీర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

**మల్లాపూర్,ప్రభాతవార్త:**

మేజర్ గ్రామ పంచాయతీలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము లో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సోమ రెడ్డి, వార్డు సభ్యురాలు ఏనుగు లక్ష్మి,కదుర్క లక్ష్మి,కదుర్క రాజేందర్,కొంపెల్లి రాకేష్,ముష్కరి రమేష్,కాషవత్తుల గంగా రెడ్డి,ఎం.డీ శబ్బీర్, అరికుప్పల చిన్న రాజం,భుక్యా శేఖర్,మొరపు గంగారాజం,రామ నవీన్,ఉయ్యాల లక్ష్మణ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఏ ఎస్పి

**ప్రభాతవార్త ఏటూరునాగారం ఏప్రిల్ 14:**

అగ్నిపాపక వారోత్సవాల వాల్ పోస్టర్ ను స్థానిక ఏ ఎస్పీ మనన్ బట్ మంగళవారం ఆవిష్కరించారు .రాష్ట్రవ్యాప్తంగా 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో ముందుగా అగ్నిమాపక కార్యాలయంలో అగ్ని ప్రమాదాల్లో అమరులైన వారికి సిబ్బంది కి నివాళులర్పించారు .అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మహేష్ తో పాటు అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ ,రవి ,ఎల్ ఎఫ్ శ్రీకాంత్ అనిల్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## మెట్‌పల్లి వారసంత రహదారిపై వైట్ లైన్ కోసం స్థల పరిశీలన

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి పట్టణంలో వారసంత నిర్వహించే రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఓంకారేశ్వర దేవాలయం నుండి వెల్లుల్ల రోడ్డు వరకు ఉన్న రహదారిపై ఇరువైపులా వైట్ లైన్ గుర్తులు వేయడానికి అవసరమైన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ అధికారులతో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ వారసంత సమయంలో ఏర్పడే రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యాపారులు, కొనుగోలుదారులు, వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారిని సక్రమంగా వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించామన్నారు. రహదారి వెడల్పు, వైట్ లైన్ గుర్తుల అమలు విధానం వంటి సాంకేతిక అంశాలను మున్సిపల్ అధికారులతో చైర్మన్ చర్చించారు. వైట్ లైన్ గుర్తులు అమలు చేయడం ద్వారా వారసంత సమయంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సాధ్యమవుతుందని, ప్రజల భద్రతకు ఇది దోహద పడుతుందని అధికారులు మున్సిపల్ చైర్మన్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డి ఈ నాగేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**




పట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్ లో మంగళవారం ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు.ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ జువ్వడి నర్సింగరావు ప్రారంభించారు. బెజ్జారపు గంగామణి 5వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సేవాభావంతో మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్ వైద్యులు జనరల్ మెడిసిన్, రుమటాలజీ వైద్యులు వైద్య సేవలు అందించి సుమారు 150 రోగులను పరీక్షించి వారికి తగిన మందులు సూచనలు, సలహాలు చేసి ఆరోగ్యపట్ల నియమ నిబంధనలు పాటించాలి అని సూచించారు.అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ...సేవ చేసే గొప్ప భాగ్యం శ్రీనివాస్ కు ఉందని శ్రీనివాస్ మరింత మందికి సేవ చేయాలని శ్రీనివాసును నర్సింగారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,ఆవుట్ల లక్ష్మణ్, కంబ శంకర్, సంజీవ్,మనీషా,దివ్య,దీపిక, శ్రీకాంత్,రజిత,ప్రసాద్,సారిక,వర్ధన్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పూలమాలలు వేసి , ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. అంబేద్కర్ దేశానికి స్వాతంత్ర్య వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. సొంతింటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నామని తెలిపారు. నేతన్నలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు.




సుమారు రూ. 1000 కోట్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ , మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపా, , ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఈ నెల 14 వ తేదీ నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఐడీఓసీలో జిల్లా కలెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు.

## గీతానగర్ లో పోషణ పక్షం ర్యాలీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:సిరిసిల్ల గీతానగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే విద్యా కార్యక్రమాలను తల్లులకు వివరించారు. చిన్నారులకు ఆటలు, పాటలు, కథలు, బొమ్మల ద్వారా ఎలా బోధన చేపడుతున్నామో ప్రాక్టికల్‌గా చూపించారు. పిల్లల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ పాత్ర ఎంత ముఖ్యమో తల్లులకు తెలియజేశారు. అలాగే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా తల్లులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సైదా షఫీ, హెల్పర్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



## గీతానగర్ లో పోషణ పక్షం ర్యాలీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:సిరిసిల్ల గీతానగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే విద్యా కార్యక్రమాలను తల్లులకు వివరించారు. చిన్నారులకు ఆటలు, పాటలు, కథలు, బొమ్మల ద్వారా ఎలా బోధన చేపడుతున్నామో ప్రాక్టికల్‌గా చూపించారు. పిల్లల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ పాత్ర ఎంత ముఖ్యమో తల్లులకు తెలియజేశారు. అలాగే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా తల్లులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సైదా షఫీ, హెల్పర్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



## సత్తా చాటిన సిరిసిల్ల సెస్ బాలికల జూనియర్ కళాశాల

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తా చాటారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించారు . రాజన్న సిరిసిల్ల జిల్లాలో 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతంలో సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జిల్లా లోనే ప్రథమ స్థానంలో నిలిచింది . ద్వితీయ సంవత్సరంలో 65 శాతం, మొదటి సంవత్సరంలో 55 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని స్నేహిక 1000 మార్కులకు 990 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచి రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి మాట్లాడుతూ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినులందరికీ అభినందనలు తెలిపారు . అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విద్యార్థినుల పట్టుదల వల్లే సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సిరిసిల్ల జిల్లాలో ర్యాంకులు సాధించి బాలికల కళాశాలగా నిలిచిందని పేర్కొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పేటికను చదివి కార్యకర్తలందరితో రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ అంబేద్కర్ గురువు జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా నేటి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం అంబేద్కర్ గారి ఆశయాల సాధనలో ఒక ముఖ్యమైన అడుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రములో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలములోని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు విచ్చేసి జయంతిని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లచ్చాలు మాట్లాడుతూ దళిత హక్కులకోసం పోరాడిన మహనీయుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి అని కొనియాడారు.



## రాజన్న సిరిసిల్ల విద్యుత్ శాఖ ఎస్ఈగా టి. వేణుమాధవ్ బాధ్యతల స్వీకారం

సిరిసిల్ల అర్బన్ (ప్రభాత వార్త):

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ నూతన సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా టి. వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఈగా విధులు నిర్వహించిన బి. భిక్షపతి ములుగు జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో వేణుమాధవ్‌ను యాజమాన్యం నియమించింది. ప్రస్తుతం విద్యుత్ శాఖ కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, బదిలీపై సిరిసిల్లకు విచ్చేశారు. కాగా, గతంలో జనగామ జిల్లా ఎస్ఈగా కూడా ఆయన విశేష సేవలందించిన అనుభవం ఉంది. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన ఎస్ఈ వేణుమాధవ్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడమే తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి సమస్యల సత్వర పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు

## ప్రతిభగల విద్యార్థులకు సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఇంటర్ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభగల విద్యార్థులను మంగళవారము సన్మానించారు. గంభీరావుపేట మండల కేంద్రానికి లక్కిరెడ్డి శ్రీమానిత్ రెడ్డి ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కుల గాను 467, పిట్ల అశ్విత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ 470 మార్కుల గాను 467, మాడిశెట్టి మధు ఆసిత రెండో సంవత్సరం బైపీసీల 1000 లకు గాను 991 అత్యధిక మార్కులు సాధించారు. అత్యంత మార్కులు సాధించిన వీరిని స్థానిక కేజీ టు పీజీ ఆవరణలో సన్మానించి మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, ఆక్స్ఫర్డ్ ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు, నాయకులు గంధ్యా డపు రాజు, బాబు, ఆనందం, శంకర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు ఎనలేనివి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: దేశానికి డా బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కొనియాడారు . భారతరత్న అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలోనే పేరొందిన గొప్ప న్యాయవాది మానవతావాది అని లండన్ లో ప్రముఖ విశ్వ విద్యాలయం డా బి ఆర్ అంబేద్కర్ కు మాస్టర్ ఆఫ్ ఆల్ సైన్సెస్ ప్రధానం చేసిందన్నారు. అన్ని అంశాల్లో పట్టున్న గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అని అన్నారు. దేశానికి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమును రాసి భవిష్యత్తులో దేశం ఎదుర్కొనే అనేక సవాళ్లకు పరిష్కార మార్గాలు చూపారని కొనియాడారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి రమేష్, ఆర్ఐ లు సత్యం, ప్రశాంత్ లతోపాటు అంబేద్కర్ సంఘ నాయకులు వివిధ పార్టీల చెందిన నాయకులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు సమతా మూర్తి బాబు జగ్జీవన్ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయిలలో ఎస్సి వసతి గృహ విద్యార్థులకు "బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం" అనే అంశంపై వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఇబ్రహీంపట్నంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి డి. మాధవ్ ఉపన్యాస పోటీలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని పొందడం జరిగింది. ఇట్టి బహుమతిని రాష్ట్ర షెడ్యూలు కులాలు, గిరిజన సంక్షేమ, వికలాంగులు



వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ సాధికారత శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికను అందజేస్తూ విద్యార్థిని అభినందించడం జరిగింది. అలాగే జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు ప్రీ మెట్రిక్ విభాగంలో.... పోటీలలో ప్రథమ బహుమతి టీ మోక్షజ. ప్రభుత్వ బాలికల వసతి గృహం మెట్పల్లి, రెండవ బహుమతి డి.తేజ, ప్రభుత్వ బాలుర వసతిగృహం సారంగాపూర్, మూడవ బహుమతి టీ. కీర్తన ప్రభుత్వ బాలికల ఆనంద నిలయం జగిత్యాల, అలాగే పోస్ట్ మెట్రిక్ విభాగంలో..... ప్రథమ బహుమతి ఎల్. అరుణ్ కుమార్, ప్రభుత్వ ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహం, జగిత్యాల, రెండవ బహుమతి ఏ. సంధ్యారాణి ప్రభుత్వ బాలికల కళాశాల వసతిగృహం, జగిత్యాల, మూడవ బహుమతి తనుజ ప్రభుత్వ కళాశాల బాలికల వసతిగృహం జగిత్యాల వారు గెలుపొందగా గౌరవ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా నగదు పురస్కారంతోపాటు జ్ఞాపిక మరియు ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది.

## నిజామాబాద్ హైవేపై వంతెన నిర్మాణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ హైవేపై మంచినీళ్ల బావి వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతున ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలను నివారించేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ గారు పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించరు. పనుల సమయంలో వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తో పాటు , ట్రాఫిక్ సజావుగా నడిచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంతం ముఖ్య రహదారిపై ఉండటంతో రోజువారీ వాహన రాకపోకలు అధికంగా ఉంటాయి కావున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ వారు తెలిపిన ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలు, వాహన దారులు అనుసరించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తాత్కాలిక మార్పులు ఉండటంతో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వంతెన నిర్మాణ పనులు జరుగుతున ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలో ప్రశంసలు అందుకున్నది

### నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రశసంలు అందుకుందని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ అన్నారు. జగిత్యాల తహసిల్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను దేశానికి అందించారన్నారు. రాజ్యాంగానికి ఎన్ని సవరణలు జరిగినా మూల సూత్రాలను మార్చబడలేదన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ సతీష్, భాగ్య తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, బహుజన నాయకుడు, నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమైనవని, ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేందుకు కృషి చేయాలని, మహనీయుల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం బస్టాండ్ ఆవరణ నుండి అంగడి బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పర్లపెల్లి అఖిల్, ఉపాధ్యక్షులు చిట్టిపాక రమేష్, నాయకులు కొత్తూరు స్వామి, అజయ్, అంబేద్కర్ సంఘాల నాయకులు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ అనంతారం, పోలాస గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ముందుగా అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం పోలా సగ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, అక్కడ నూతన విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్సీ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల అంబేద్కర్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఇంటర్మీడియట్ ఫలితాలలో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విద్యార్థుల ప్రభంజనం

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్తా**



జగిత్యాల పట్టణంలోని పురానిపేట బ్రాహ్మణ వీధిలో గల అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి కళాశాల కీర్తిని చాటారు. ఎంపిసి, బైపిసి, సిఈసి, ఎంఈసి విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఎంపిసి మొదటి సంవత్సరం విభాగంలో విద్యార్థులు జీ. స్నేహిత 468/470, రాచర్ల ఆశ్విత వర్మ 468/470, తుమ్మనపల్లి సహస్ర 468/470, లవంగ శ్రీజ 468/470, మార్కులతో మొదటి స్థానంలో నిలువగా ఆ. సహస్ర 467/470, జోసెఫ్ 467/470, టి. అప్తిచంద్ర 467/470 ఇదే విదంగా ఎం.పి.సి రెండవ సంవత్సరం విభాగంలో లహరి సందరికారి 995/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, నవ్య పల్లికొండ 994, లాస్య రెడ్డి గోగురి 993 మార్కులు సాధించారు. బైపిసి మొదటి సంవత్సరం విభాగంలో అల్మాస్ ఫాతిమా 438/440, ఎల్ శ్రీలక్ష్మి 437/440, హనఫాహనియా 436/440, నబియా నౌసిన్ 436/440, సఫరా జుఫీషా 436/440, ఏం. అక్షయ 436/440, ఇదే విధంగా బై.పి.సి రెండవ సంవత్సరం విభాగంలో అన్సా హురియా 994/1000, సోబియా తస్నీమ్ 994/1000, రీష ఫాతిమా 993/1000 మార్కులతో సత్తా చాటారు. ఇదే విదంగా సిఈసి మొదటి సంవత్సరం విభాగంలో అన్నం మెహరోజ్ 494/500, డి వైష్ణవి 491/500, కే శ్రీ వర్ష 488/500, కే ప్రణీత 488/500 అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, సిఈసి రెండవ సంవత్సరం విభాగంలో బావజ్ఞ పెల్లె 987, ఎండి సంసియా 984/1000, కె. మోనిక 984/1000, అర్ఫాత్ అనీమ్ 983/1000 మార్కులు సాధించారు. ఇదే విదంగా ఏంఈసి మొదటి సంవత్సరం విభాగంలో నిస్మా తబస్సుమ్ 980/1000 మార్కులతో విధ్యార్థులు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినుల కఠిన శ్రమ, అధ్యాపక బృందం యొక్క సరైన మార్గనిర్దేశనం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## అంబేద్కర్ జయంతి రోజున దళిత మహిళా కౌన్సిలర్ కు అవమానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖల నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో జగిత్యాల పట్టణానికి చెందిన 32వ వార్డు కౌన్సిలర్ బడుగు పద్మ అను నాకు ఆహ్వానం, ప్రోటోల్క్ పాటించకపోవడం పై అత్యంత బాధాకరంగా, అవమానంగా భావిస్తున్నానని బడుగు పద్మ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బడుగు పద్మ మాట్లాడుతూ. జగిత్యాల జిల్లా కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నేతృత్వంలో అంబేద్కర్ ఉత్సవ కమిటి నియమించారు. 189మంది సభ్యులతో ఏర్పడిన కమిటీలో ఎవరెవరికో స్థానం కల్పించిన అధికారులు ప్రజలతో ఎన్నుకోబడిన కౌన్సిలర్ అయినా నాకు కమిటీలో స్థానం కల్పించకపోవడం అత్యంత శోచనీయమని, ప్రజా ప్రతినిధిగా ఉన్న దళిత కౌన్సిలర్ ను కాదని ప్రోటోల్క్ లేని వారికి అవకాశం కల్పించిన వారి పేర్లపై ఆహ్వాన ప్రతులను ముద్రించడం వేదికపైన స్థానం కల్పించడం నన్ను తీవ్రంగా కలచి వేచిందన్నారు. కేవలం రాజకీయ వివక్షతతో తనని విస్మరించిన, అధికారులపై చర్యలు తీసుకుని నా ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు ఆమె కోరారు.

# అభ్యాసోత్సవ్‌లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన 12వ అభ్యాసోత్సవ్ - 2026 అవార్డుల కార్యక్రమంలో బ్లూబెల్స్ హైస్కూల్ విద్యార్థులు అఖండ విజయం సాధించారనీ పాఠశాల చైర్మన్ సునీత మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు..హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో, పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకుని పాఠశాల కీర్తిని చాటారన్నారు 5గురు విద్యార్థులు వివిధ విభాగాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించి సంచలనం సృష్టించారనీ తెలిపారు.

విహారి కటుకోజ్వాల,నిహాల్ తాటి,భావగ్య మామిడి,రిషినందన్ బచ్చు లు స్టేట్ ర్యాంకులు సాధించగా,వీరితో పాటు మరో 14 మంది విద్యార్థులు 2వ, 3వ రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇన్ని ర్యాంకులు సాధించడం పాఠశాలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని ఆమె హర్షం వ్యక్తం చేశారు.



# కరీంనగర్ వార్త

## ఏఎన్సీ పాఠశాల గ్రాడ్యుయేషన్ డే

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

తల్లితండ్రులే పిల్లలై గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషదాయకమని ఏఎన్సీ పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ



అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ లోని ఏఎన్సీ సీబీఎస్ఈ నాన్ సిబిఎస్ఈ పాఠశాలల్లో యూకేజీ చదువుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీవెంకటేశ్వర జూనియర్ కాలేజీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి హాజరై వేడుకలు ప్రారంభించారు.మొదటగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పిల్లలతో పాటు తల్లితండ్రులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వేడుకల అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేట్ పట్టాతో పాటు వారి క్లాస్ గ్రూప్ ఫోటో ను జ్ఞాపిక గా అందించారు.పిల్లలు అన్నిరంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాల డైరెక్టర్లు వంగల సంతోష్ రెడ్డి, కాంతాల రామ్ రెడ్డి,మేడ వెంకట వరప్రసాద్,ఉపాధ్యాయులు, సిబ్బంది,పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్....

## పల్లె పల్లెన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ మానకొండూరు ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మానకొండూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెల్ది, వేగురుపల్లి, లింగాపూర్, ఊటూరు, పచ్చునూర్, అన్నారం, చెంజర్ల, కొండపలకల, మానకొండూర్, దేవంపల్లి, రంగపేట, గట్టుదుద్దెనపల్లి గ్రామాలలో గ్రామపంచాయతీ పాలకవర్గం, దళిత నేతల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అన్నారం గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు. వెల్ది గ్రామంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మానకొండూరులో సిఐ శ్రీలత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పల్లె పల్లెల్లో వేడుకలు నిర్వహించి ర్యాలీ చేపడుతూ జై భీమ్, జై జై భీమ్.. నినాదాలతో పల్లెలు మారుమోగాయి. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.వెల్ది, వేగురుపల్లి గ్రామాలలోని అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు వర్షిని శేఖర్ గౌడ్, పార్నంది కిషన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, తోట లతా శ్రీనివాస్, పడాల సత్యనారాయణ గౌడ్, బొట్ల స్వరూప కిషన్, బిజెపి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఉప సర్పంచులు రుద్రవరం సాయికుమార్, ముడగాని అనిల్ గౌడ్, రాపాక ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, వివిధ పార్టీల నేతలు, దళిత సంఘ నేతలు, మహిళలు, పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## సుందరగిరిలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు చిగురుమామిడి మండల వ్యాప్తంగా మంగళవారం రోజున ఘనంగా జరిగాయి. సుందరగిరిలో జరిగిన కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ జంగ శిరీష, అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు, సంఘ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నవ సమాజ నిర్మాణం కోసం కంకణబద్ధులు కావాలని, సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్ దేశ విదేశాలకు ఆదర్శంగా నిలిచారని, అణగారిన, నిమ్న జాతీయల విముక్తి కోసం , బలహీన వర్గాల ఉద్ధరణ కోసం భారత రాజ్యాంగం రూపొందించడంలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసిగా ఉండాలని, ఐక్యతగా ఉండి గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని, కులమత బేధాలు పాటించకుండా స్నేహ పూర్వకంగా ఉండాలని తిరుపతిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంపత్, మాజీ సర్పంచులు శ్రీ మూర్తి రమేష్, వంతడుపుల వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ చైర్మన్ జంగ రమణారెడ్డి, అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎనగందుల సంపత్ కుమార్, గ్రామ అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఇందుర్తి, నవాబుపేట, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, చిగురుమామిడి, రేకొండ, చిన్న ముల్కనూరు, లంబాడి పల్లి తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.



# డంపింగ్ యార్డ్ రద్దు కై నినాదించిన గౌడన్నలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ను నిరసిస్తూ మంగళవారం హుజురాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడన్నలు నిరసనకు నడుము కట్టారు. 22వ రోజులుగా డంపింగ్ యార్డు కు వ్యతిరేకంగా ప్రజా నిరసన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా ప్రజా వ్యతిరేక చర్యలను చేపట్టరాదని, ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలన్నారు. రైతు, ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ... ప్రజాభీప్రాయానికనుగనంగా తక్షణమే స్పందించి డంపింగ్ యార్డుకు నిలిపివేస్తూ వారం లోగా అధికార ప్రకటన చేయాలని పోలాడి డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమం ఉధృతి చేసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తాళ్లపెల్లి రమేష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ కమలాకర్ గౌడ్, రామ్ శంకర్ గౌడ్, సదానందం గౌడ్, చింత శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజాల మనోజ్, శ్రీధర్, సారయ్య, నాగరాజు, వెంకటేష్, అఖిలపక్ష నాయకులు వేల్పుల రత్నం, ఈశ్వర్ రెడ్డి, గుడిపాటి జయపాల్ రెడ్డి, జనార్ధన్, సమ్మయ్య, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకులంలో మెరిసిన ఆణిముత్యం

## ఉమ్మడి జిల్లా టాపర్ గా గురుకులం విద్యార్థిని

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థులు పై చేయి సాధించారు. ఎంజెపి కళాశాల విద్యార్థిని జిల్లా టాప్ ర్యాంక్ లో నిలిచింది.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం కు చెందిన వైష్ణవి జ్యోతిబా పూలే సిరిసిల్ల కళాశాలలో ఇంటర్ ఎంపిసి ఫస్ట్ ఇయర్ చదువుతుంది. లక్ష్మీ ్మపురం గురుకులంలో పదవ తరగతి చదివిన వైష్ణవికి ఇంటర్ సిరిసిల్ల గురుకుల కళాశాల లో సీటు లభించింది.సాధారణ స్వర్ణకార కుటుంబానికి చెందిన శ్రీపాద వీణ ధర్మరాజు ల కూతురు అయిన వైష్ణవి ప్రభుత్వ పాఠశాలలో చదివి ర్యాంక్ సాధించడం ఆ కుటుంబంలో సంతోషానికి అవధులు లేకుండా పోయింది.సిరిసిల్ల



కళాశాల పెద్దపల్లి లో తరగతులు నిర్వహిస్తుండగా అక్కడ శ్రద్ధతో చదివిన వైష్ణవి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 468/470 మార్కులు సాధించి ఉమ్మడి జిల్లా టాపర్ గా నిలిచింది.ర్యాంక్ ల పంట అంటూ ఊదరగొట్టే ప్రైవేట్ కళాశాల ల జోలికి పోకుండా ప్రభుత్వ కళాశాలలు లో చదివి టాపర్ గా నిలిచిన వైష్ణవిని ప్రిన్సిపాల్ ,కళాశాల సిబ్బంది అభినందించారు.



# హుజురాబాద్ సబ్ డివిజన్‌లో..
# అంబరాన్నంటిన.. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..

## పోటాపోటీగా సభల ఏర్పాటు..
## పట్టణాలో, గ్రామాలలో అంబేద్కర్‌కు నివాళులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన ప్రజల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతి పౌరుడు మరోమారు పునరంకితం కావాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం జరిగిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గ్రామాలలో, పట్టణాలలో అంబరాన్నంటాయి. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో అంబేద్కర్ విగ్రహాల సప్తవర్ణాల పుష్పాలతో పండుగ వాతావరణంలో తీర్చిదిద్దారు. ఘనంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపాలిటీల చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), హుజురాబాద్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, ఖాజిపేట ఎసిపి పింగిలి ప్రశాంత్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు ఎస్ రామకృష్ణగౌడ్, కర్ణాకర్, లక్ష్మినారయణ, వెంకట్‌లు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్, మున్సిపాలిటీల ఆవరణలో ఘనంగా అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణాలతో పాటు గ్రామాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అంబేద్కర్ పేరును నోటి నుండి ఉచ్చరిస్తేనే.. భారతదేశ ముద్దుబిడ్డ అని, భారత రాజ్యాంగాన్ని రచించి ఎన్నో దేశాల రాజ్యాంగాల ఏర్పాటుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదిగా, పునాదిగా నిలిచారని వారు కొనియాడారు. ఆయన 135వ జయంతి సందర్భంగా నేటి యువతరం నేటి నుండే ఆయన అశయాలను కార్యసాధనలో తీసుకురావడానికి నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులలో భాగంగా వజ్రాయుదం లాంటి ఓటు హక్కును ఇచ్చి పౌరులకు స్వేచ్చను ప్రసాదించారని వారు కొనియాడారు. ఈ రోజు దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో జీవించాలన్నదే అంబేద్కర్ కలలు కన్న ఆ లక్ష్యంతోనే ఆయన ఆనాడే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకందించిన మహానీయుడని వక్తలు కొనియాడారు. ప్రతిపౌరుడు భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతినిత్యం తన హక్కులను అనుభవిస్తూ తన విధులను నిర్వర్తించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్‌లు మొలుగు




ప్రశాంత్‌కుమార్, రొంటాల సుహాసినిలు పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపర్చిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, ఆర్టికల్, 13, 14, 19, 20లో ఉన్న మహిళలు, దళితులు, కార్మికుల హక్కులను రక్షించాలన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో, గ్రామాలలో అంబేద్కర్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకుని గత 15రోజులుగా ఏర్పాట్లు చేసి, గతంలో ఏన్నడు లేని విధంగా మహానీయుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ అశయ సదస్సుకు ప్రజాకవి మిట్టపల్లి సురేందర్ హజరై ఆయన జీవిత పాఠాలను గాన రూపంలో అందించారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ ఆర్టీసీ బస్టాండ్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో అంబేద్కర్ స్టాచ్‌ను గ్రానేట్ రాయితో దేదివ్యమానంగా పొందుపర్చారు. జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్‌గౌడ్, పాలకవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో అంబరాన్నంటే సంబరాలతో ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. వావిలాల, కోరపల్లి, నగురం, నాగారం, ఇల్లందకుంట, వీణవంక, పలు ప్రాంతాలలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్), కరీంనగర్ కెడిసిసి మాజీ ఉపాధ్యక్షులు పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటి రామస్వామి, బిజెపి నాయకులు కొలకాని రాజు, రమేష్‌యాదవ్, ఆకుల రాజేందర్, రాజేష్‌ఠాకూర్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పుల్లూరి స్వప్న సదానందం, రాజేశ్వరి స్వామిరెడ్డి, తౌటం ఝాన్సి రవీందర్, మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, సయ్యద్ ముసబ్ అహ్మద్, నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, అంబేద్కర్ సంఘ సభ్యులు సరిగొమ్ముల వెంకటేష్, అంబాల ప్రభాకర్, మారపెల్లి భిక్షపతి, అరుకాల వీరేశలింగం, బొద్దుల రవీందర్, సురేందర్, పల్కాల ఈశ్వర్‌రెడ్డి, ఇమ్మడి సంపత్‌కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్, వేల్పుల రత్నం, పొలాడి రామారావు, సొల్లు బాబు, వేముల పుష్పలత, మారపెల్లి శ్రీనివాస్, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, లతో పాటు మున్సిపాలిటీల కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు అంబేద్కర్ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## జమ్మికుంట మండల వ్యాప్తంగా ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.....
### నగురంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.....
### అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.....
### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని నగురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పలు రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. బహుభాషా కోవిదుడు, బహుభాషా ప్రవీణుడు, భారతరత్న రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరిరక్షి ద్దామని వారు అన్నారు. ఆర్టికల్ 13, 14, 19, 20 మహిళల, దళితుల, కార్మికుల హక్కులను రసించారని అన్నారు. అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి సమానత్వం కల్పించాలని రాజ్యాంగం రచించాడని అన్నారు. కోరపల్లి గ్రామంలో బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కేడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రమేష్ యాదవ్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, అంకుశాపూర్ సర్పంచ్ కొడే కుమారస్వామి, దళిత సంఘ నాయకులు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## కమలాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..
### ర్యాలీలు.. రక్తదాన శిబిరాలు..అంబేద్కర్ సేవలకు నివాళి: ఏసిపి ప్రశాంత్ రెడ్డి..

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఉత్సాహ భరితంగా సాగాయి. నాయకులు, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి ప్రజలతో అంబేద్కర్ సాక్షి గా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. మన కుటుంబం సంతోషంగా ఉండాలంటే మనం బతికి ఉండాలి. మనం బతికుంటేనే మన ద్వారా ఇతరులు కూడా సురక్షి తంగా ఉంటారు. రోడ్డు నియమాలు తప్పకుండా పాటించాలిఅని పేర్కొన్నారు .అంతకుముందు మండలంలోని ఉప్పల్ గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులకు రక్తదాన కార్డులు అందజేశారు. స్వాతంత్రం కోసం మహనీయులు తమ రక్తాన్ని అర్పించారని, నేటి యువత ప్రాణాలు కాపాడేందుకు రక్తదానాలు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు .అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారత్ మాతకు జై, జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా డీజే సౌండ్‌తో అంబేద్కర్ యువజన సంఘాలు, అంబేద్కర్ సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీలు కొనసాగడంతో పండగ వాతావరణం నెలకొంది. మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడంతో కమలాపూర్ మండల కేంద్రం ఉత్సాహభరితంగా మారింది. అంబేద్కర్ జయంతి వేడుకలు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాముఖ్యత. అంబేద్కర్ మనకు నేర్పిన పాఠాలు, మనం మన జీవితంలో అనుసరించాల్సిన సూత్రాలు మనకు గుర్తు చేసే విషయం. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, నాయకులు ప్రజలు, యువత, పాల్గొన్నారు.

## శివగంగ బోర్ వెల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా సమీపంలో గల శివగంగ బోర్ వెల్స్ యజమాని తూర్పాటి పోచమల్లు ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, తూర్పాటి శంకర్ హాజరై చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారుల, ప్రజల దాహార్తిని తీర్చడానికి శివగంగ బోర్వెల్స్ యజమాని పోచమల్లు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్, శ్రీధర్, అనిల్, ప్రశాంత్, రాకేష్, రాజేష్, నాగేష్, అఖిల్, నిరూపరాణి, సులోచన, స్వరూప, గంగాభవాని, భగ్య, లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రహదారి నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత





**ఃపెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

రహదారి నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ జంక్షన్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలతోపాటు అరైవ్ అండ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు ఈ రోడ్డు భద్రత వారోత్సవాలు కొనసాగుతాయని వెల్లడించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్.ఐలు రమేష్, అనూష, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పాల్గొన్నారు.



## అంబేద్కర్ 135వ జయంతి



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త**

డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు,అధికారులు మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్మరించుకుంటూ ఆయన సేవలనుకొనియాడారు.అనంతరంరోడ్డుభద్రతవారోత్సవాల్లో భాగంగా ఎస్సై సులువ వెంకటేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రత పై పలు అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాపెల్లి రాముడు,సబ్ ఇన్స్పెక్టర్ సులువ వెంకటేష్ లతో పాటు,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జూపాక ఉమామహేశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షుడు తాండ్ర రాజేష్,రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పాల రాజేశం,గ్రామ సర్పంచ్ బంగారి రమేష్, తోపాటు, తుల మనోహర్ రావు,బుషి సదాశివారెడ్డి,మంతెన రాజయ్య,మిట్టపల్లి కొమురయ్య,మామిడి లత స్థానిక ఉప సర్పంచ్ గోలి సుధాకర్ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్,నునేటి సంపత్,మాజీ జెడ్పిటిసి లు ,వంగల తిరుపతి రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ స్థానిక ,అంబేద్కర్ సంఘం నాయకులు,వివిధ సంఘాల నాయకులు,ఆయా గ్రామాల నాయకులు,యువత,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.



**ఓదెల,ప్రభాతవార్త**

ఓదెల మండలంలోని ఓదెల, కనగర్తి, కొలనురు, హరిపురం, భీమరపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ఎస్సై దీకొండ రమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు వివిధ గ్రామాలలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎస్సై, సర్పంచులు,అధికారులు, నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఈ దేశంలో అంటరాని తనం నిర్మూలన కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అనేది నేటి సమాజం గుర్తించాలని వారు అన్నారు ఈరోజు పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల బీసీ మైనార్టీ సామాజిక వర్గాల రిజర్వేషన్ ఫలితాలు పొందుతున్నారు అంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానేనని నేటి తరం యువత గ్రహించి రాబోయే రోజుల్లో అంబేద్కర్ యొక్క ఆలోచనలను ఆశయాలను కొనసాగిస్తూ భవిష్యత్తు తరాల ముందుకు సాగాలని కొనియాడారు అనంతరం ఎస్సై దీకొండ రమేష్ అలాగే పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాలలో రోడ్డు భద్రత నియమాలపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు ఓదెల మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, కార్యదర్శి వెంకట లక్ష్మణ్, ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి,వార్డు సభ్యులు రాచర్ల అశోక్ దూలం సదానందం,అప్పని తిరుపతి, ముద్దసాని కిరణ్, రాపల్లి రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ తీర్థల కుమార్ వివిధ సంఘాల అధ్యక్షుడు నాయకులు రాచర్ల రమేష్, సూత్రాల స్వామి, బుద్దే రవి, పెండం ఓదెలు, సిరిగిరి రాజారామ్ మాట్ల కుమారస్వామి,తాల్లపల్లి సునీల్ తీర్థాల కుమారస్వామి దాత రాకేష్ రామినేని రాజేంద్రప్రసాద్ మెరుగు రంగన్న సూత్రాల శ్రావణ్ రాచర్ల ఓదెలు పిట్టల నరసింహ తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు కనగర్తిలో గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి కుమార్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు కొలనూరులో సర్పంచ్ పల్లె కనకయ్య ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి తోపాటు నాయకులు పాల్గొన్నారు భీమరపల్లిలో గ్రామ సర్పంచ్ రంగు మల్లేశం మాజీ ఎంపిటిసి శనివేని ముండయ్య నాయకులు సదయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు హరిపురం గ్రామంలో అంబేద్కర్ సంఘం నాయకులు గాజుల శివ శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు పలు గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు

## హరిపురంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిలిపివేయాలని వినతి.

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిలిపివేసి ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని అలాగే గ్రామ ప్రజల మౌలిక వసతుల కోసం గ్రామానికి 20 లక్షల ఎంపీ నిధులు కేటాయించాలని మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు గ్రామ సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు. గ్రామ ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు, ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వ సమస్యలు అలాగే రాకపోకలలో కలిగే అంతరాయాలను ఎంపీ వంశీ కృష్ణ కు వివరించి, ప్రత్యామ్నాయంగా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించాలని కోరారు. అదేవిధంగా గ్రామానికి ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా సిసి రోడ్స్ 20 లక్షలు రూపాయలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, తుమ్మల లక్ష్మయ్య ,తుమ్మల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

తేలుకుంట గ్రామంలో మంగళవారం సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ..మన భారతదేశ చరిత్రలో ఒక మహానుభావుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాం.ఆయన 1891 ఏప్రిల్ 14న జన్మించారు.ఆయన కేవలం ఒక గొప్ప నాయకుడు మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్చిన మహోన్నత సంస్కర్త. అంబేద్కర్ చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు.అయినప్పటికీ విద్యనే ఆయుధంగా చేసుకుని ప్రపంచంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించి,మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపకర్తగా నిలిచారు. ఆయనను భారత రాజ్యాంగ పితామహుడు అని గౌరవంగా పిలుస్తారు.అంబేద్కర్ ఒక ముఖ్య లక్ష్యంతో సమాజంలో సమానత్వం నెలకొల్పి, ప్రజలను చైతన్య పరిచారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ఈరోజు మనం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని,అంబేద్కర్ కులవ్యవస్థను వ్యతిరేకిస్తూ, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన పోరాడారు.మహిళల హక్కులు, కార్మికుల హక్కులు,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు అపారమైనవి.మన దేశం ప్రజాస్వామ్యంగా అభివృద్ధి చెందడానికి ఆయన చేసిన కృషి అమూల్యం..విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి, సమానత్వాన్ని గౌరవించాలి,సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి కృషి చేయాలి.చివరగా, అంబేద్కర్ మార్గాన్ని అనుసరించడం ద్వారా మన దేశాన్ని మరింత గొప్పగా మార్చుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, గ్రామ పాలకవర్గం సభ్యులు,అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి సతీష్,అంగన్వాడి టీచర్స్,నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ లో సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.. బీ ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తొగరు శ్రీనివాస్ మాట్లాడుతూ మన భారతదేశ చరిత్రలో ఒక మహానుభావుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాము.ఆయన 1891 ఏప్రిల్ 14న జన్మించారు.ఆయన కేవలం ఒక గొప్ప నాయకుడు మాత్రమే కాకుండా సమాజాన్ని మార్చిన మహోన్నత సంస్కర్త అంబేద్కర్ చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ విద్యనే ఆయుధంగా చేసుకొని ప్రపంచంలోని ప్రసిద్ధి విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించి,మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపకర్తగా నిలిచారు. అందుకే ఆయనను భారత రాజ్యాంగ పితామహుడు అని గౌరవంగా పిలుస్తారు. అంబేద్కర్ ఒక ముఖ్య లక్ష్యంతో సమాజంలో సమానత్వం నెలకొల్పి, ప్రజలను చైతన్య పరిచారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ఈరోజు మనం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని, అంబేద్కర్ కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ, ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండాలని పోరాడారు. మహిళల హక్కులు,కార్మికుల హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు అపారమైనవి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య,మాజీ సర్పంచ్ కంకణాల జ్యోతిబస్,వార్డు సభ్యులు నల్లల లావణ్య నరేష్,తీగల అశోక్,పెసరు లచ్చయ్య,భైర మల్లమ్మ,ఎల్లయ్య,ఎండీ రఫీక్,సంకేండ్ల శోభా చంద్రయ్య, కల్లేపల్లి పోచాలు,కల్లేపల్లి స్వామి, కల్లపల్లి మహేందర్,పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,సంకెండ్ల నర్సయ్య,అంగన్వాడి టీచర్ లు, సిఏలు బుర్ర స్వప్న,ఎండి షహనాజ్,వసంత,ఆశా వర్కర్లు లక్ష్మీ,జ్యోత్స్న ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

మల్యాల/ ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలను మల్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు, మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పలువురు అంబేద్కర్ సంఘాల నాయకులు , అధికారులు,



పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**పోతారంలో మండలంలోని పోతారంలో**

యువజన సంఘం అధ్యక్షులు నక్క గంగాధర్, ప్రధాన కార్యదర్శి, న్యాయవాది ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ పలకల గోదాదేవి, మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, మాజీ ఎంపిటిసి కొల్లూరి గంగాధర్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో పాటు అంబేద్కర్ సంఘ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు,

## కెసిఆర్ జగిత్యాల జైత్ర యాత్ర సభ దద్దరిల్లాలి

**20 న బహిరంగ సభకు కార్యకర్తలు తరలించాలి**

**కాంగ్రెస్ ప్రజా కంటక విధానాలపై దండయాత్ర**

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల,/ ప్రభాత వార్త



టిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 20న తలపెట్టిన జగిత్యాల జైత్ర యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, కీసర మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు, మంగళవారం సాయంత్రం మల్యాల మండలం ముత్యంపేటలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు, మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక సందర్భంగా కెసిఆర్ వస్తున్న సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించాలని పార్టీ ముఖ్య నాయకులు శ్రేణులకు సూచించారు, కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, ప్రజా కంటక విధానాలు అవలంబిస్తూ ఆరు గ్యారెంటీల పేరుతో వంచించడంపై అనేక చోట్ల నిరసనలు ఎదురవుతున్నాయని, కెసిఆర్ రావాలి రేవంత్ రెడ్డి పోవాలి అనే నినాదంతో కాంగ్రెస పై దండయాత్రకు జగిత్యాల యాత్రతో ఉద్యమం పోరుకు సన్నద్ధమవుతుందన్నారు, కెసిఆర్ సభకు మండలం నుండి భారీ ఎత్తున కార్యకర్తలు తరలించి, సభను విజయవంతం చేయాలని వారు కోరారు, కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## కండ్లపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బాలే రవి మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని,ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు.ఉప సర్పంచ్ చందా శేఖర్ రావు మాట్లాడుతూ, బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు,పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్, పెన్షనర్స్, టీ భీసీ జేఏ సి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆ సంఘాల అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహం కు, కార్యాలయం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసిన అనంతరం 12మంది నిరుపేద లకు గొడుగులు, పా ద రక్షలు హరి అశోక్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల హక్కులకు భంగం కలుగకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రక్షణ కవచంలా ఉన్నదన్నారు.అంబేద్కర్ ఫోటో భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని అన్ని పార్టీల రాజకీయాలకతీతంగా కేంద్రం పై ఒత్తిడి తేవాలని, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్రప్రభుత్వం కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, టీ భీసీ జేఏ సీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్,మైనారిటీ నేత ఎం. డి. యాకూబ్, టీ భీసీ జేఏ సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మన్ జిల్లా రైతు జేఏ సీ అధ్యక్షులు పుప్పాల కిషోర్ కుమార్,, డివిజన్ అధ్యక్షులు పుప్పాల నర్సింగారావు, యువజన అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు పంబాల రాం కుమార్, మహిళా జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సింగం పద్మ,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వారోత్సవాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ధర్మారం బీజేపీ 254 బూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు అంబేడ్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ బూత్ అధ్యక్షులు!!గోస్కుల మహేష్,జగిత్యాల గ్రామీణ ఉపాధ్యక్షులు!!గోస్కుల గంగాధర్ మాట్లాడుతూ అంబేడ్కర్ చూపిన సమానత్వపు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగబద్ధమైన హక్కులను కాపాడుకుంటూ,ఆయన ఆశయ సాధనకై మనమంతా పునరంకితం కావాలని వారు కోరారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాబాసాహెబ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఈ వేడుకల్లో 5వ వార్డు సభ్యులు!!కొరెపు రాజ్‌కుమార్,వుధారపు రవి,అంకుస్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా గ్రామ చిన్న పిల్లలు కూడా పాల్గొని ఆ మహనీయునికి నివాళులు అర్పించారు.

చొప్పదండి వార్త



## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో 7వ స్థానం సాధించిన మల్యాల కాలేజీ

మల్యాల /ప్రభాతవార్త



ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో మల్యాల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రాష్ట్రంలోనే ఏడవ స్థానంలో నిలిచింది, కళాశాలలో విద్యార్థులు ఉత్తమ మార్కులతో అద్భుత ఫలితాలు సాధించడం పట్ల మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ, అధ్యాపకుల బృందం ను మల్యాల సర్పంచ్ బొట్ల విజయ అభినందించారు, అంతేకాకుండా అత్యధిక మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులను కూడా ఈ సందర్భంగా అభినందించారు,

**కస్తూర్బా పాఠశాలలో :** మల్యాల కస్తూర్బా పాఠశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన కంప్యూటర్ సైన్స్ ఒకేషనల్ కోర్సులో పదిమంది విద్యార్థులు గాను పదిమంది ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల కు చెందిన విద్యార్థులను సర్పంచ్ విజయ, ప్రత్యేక అధికారి స్రవంతి తో కలిసి అభినందించారు,కార్యక్రమంలో వాలం మల్యాల పంచాయతీ ఈవో శ్రీకాంత్, తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వెంకంపెల్లి లో ఉచిత వైద్య శిబిరం

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండలం, వెంకంపల్లి గ్రా్నమ లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి బీపీ , షుగర్ , ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ తరువత మంధులు ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ సర్పంచ్ గుండవేని లావణ్యతిరుపతి , ఉపసర్పంచ్ కమలాకర్ , రాజేందర్ , కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, గూడూరి మహేష్ పాల్గొన్నారు.

## మల్యాల లో16 న ప్రజా పాలన ప్రగతి పై సమీక్ష

మల్యాల /ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ పై ఈనెల 16న మల్యాల మండల కేంద్రంలోని మహాలక్ష్మి ౖ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో స్వాతి తెలిపారు,ఈ సందర్భంగా ఇప్పటివరకు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రగతి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి, వివిధ అంశాలపై గ్రామ సభలలో లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించడం గాను ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసిందన్నారు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు సన్న వడ్ల బోనస్, మహాలక్ష్మి ౖ గ్యాస్ సిలిండర్, కళ్యాణ లక్ష్మి ౖ షాదీ ముబారక్, వైద్య ఆరోగ్యం, విద్య తదితర అంశాలపై ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో చర్చించడం జరుగుతుందన్నారు, మండలంలోని అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలన్నారు,

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**చందుర్తి ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య వచ్చాక భారత దేశానికి అంబేద్కర్ గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల, మతాల ప్రాంతాల సమూహాల ఆలోచన కు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు.. తొలి న్యాయశాఖ మంత్రిగా వారు పని చేశారని అన్నారు...దేశంలో ఆనాడు వారు చేసిన చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజలకు నచ్చిన వ్యక్తికి నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే విధంగా ఓటు హక్కును



కల్పించారని, అంటరానితరం వెనకబడి వర్గాల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ పులి సత్యం, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి దళిత సంఘాల నాయకులు గుండా థామస్, బత్తుల కమలాకర్ , లింగంపల్లి అర్జున్, బత్తుల శీను, లింగంపల్లి శంకర్, జ్యోతి, గొట్టె ప్రభాకర్, తుమ్ము అంజయ్య, దేవస్వామి, దేవరాజు, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్, ఎంపీడీవో రాధ, ఎంపీ ఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపల్లి గ్రామంలో ఘనంగా డా. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త**

వేములవాడ మండలం లోని మర్రిపల్లి గ్రామంలో డా. భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా గ్రామస్తుల సమిష్టి ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఉదయం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామ పెద్దలు, యువకులు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించారు. విద్యార్థులు అంబేద్కర్ గారి జీవిత విశేషాలు, ఆయన సమాజానికి చేసిన సేవలపై ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాస్య-ప్రణీత్, ఉపసర్పంచ్ రాచర్ల బాలకిషన్, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం పాల్గొని నివాళులర్పించారు. వార్డ్ సభ్యులు వినీత్, మల్లికార్జున్, మహేష్, అభిలాష్, లచ్చయ్య, సౌజన్య, ప్రవాళిక, రమణ, జ్యోతి తదితరులు కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను కొనియాడారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పూదూరి దేవయ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యులు లక్ష్మి నారాయణ, నర్సయ్య, మనోహర్, లచ్చయ్య, మల్లేశం తదితరులు కార్యక్రమ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచే విధంగా ఈగిల్స్ యూత్ మర్రిపల్లి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు చూపిన సమానత్వం, విద్య, హక్కుల మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. "చదువు, సంఘటితం అవ్వండి, పోరాడండి" అనే ఆయన పిలుపు నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. చిన్నారులకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేసి విద్య ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ఐక్యత, సామరస్యానికి ఈ వేడుకలు మరింత బలం చేకూర్చాయి.

## బండపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు, గ్రామంలో ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కుమ్మరి లచ్చయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కటకం మల్లేశం, ఉపసర్పంచి పల్లపు ఇసాక్ నాయకులు మల్యాల గంగనర్సయ్య, లింగంపల్లి బాబు, బింగి శంకర్, కుమ్మరి ఆశయ్య, గచ్చికంటి శశి, మహంకాళి లచ్చయ్య, గస్కంటి అనిల్, బింగి జలంధర్, గసికంటి శివశంకర్, కొండ లక్ష్మణ్, ఎండి అజీవ్, అంబాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలో మిగతా గ్రామాల్లో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి.

**ప్రభాతవార్తకోనరావుపేట**

కోనరావుపేట హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంఅనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వాడటం, వేగ పరిమితులు పాటించడం వంటి నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మస్కూరి కాశీరాం ఉప సర్పంచ్ జింక రేవతి కర్ణాకర్ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం కోడెలు అంటగట్టారు..!

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజరాజేశ్వర స్వామి కోడెలు అంకుచిక్కని వ్యాధితో అవస్థలు పడుతున్నాయి. పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులు కోడెలు ముక్కు చెల్లించుకోవడంతో, వాటిని అర్హులైన రైతులకు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. కానీ అనారోగ్యం పాలైన కోడెలను రైతులకు అంటగడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన బడే స్వామి దాస్ వేములవాడ రాజరాజేశ్వరి దేవస్థానం నుండి రెండు కోడెలను తీసుకువచ్చాడు. ఆ కోడలు కాస్త అంతుచిక్కని వ్యాధితో బాధపడుతూ మేత మేయకపోవడంతో బక్క చిక్కిపోయాయి. వీటిని చూసిన రైతు ఆందోళన చెందుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కోడెలను ఎలా అప్పగిస్తారని ఆలయ అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు ఆరోగ్యంగా ఉన్న కోడలను మాత్రమే రైతులకు అప్పగించాలని, లేనిపక్షంలో ఈ ప్రాంత పరిస్థితులకు అలవాటు పడక మృతి చెందే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కోనరావుపేటలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సంఘ సభ్యులు అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఆయన సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, విద్య ద్వారా సమానత్వాన్ని సాధించాలని ఇచ్చిన సందేశాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం జరిగిన సభలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, డా. అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. యువత విద్యను ఆయుధంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ వేడుకల సందర్భంగా యువజన సంఘం సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరి కాశిరం ఎస్సై ప్రశాంత్ రెడ్డి. వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి ఉప సర్పంచ్ జింకా రేవతి కర్ణాకర్ అంబేద్కర్ సంఘం యూత్ అధ్యక్షులు బత్తుల దీపక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి వార్డు సభ్యులు జింక వెంకటి, బత్తుల దీపక్, బత్తుల లలిత ఉపాధ్యక్షులు పాతకాల రత్నం మందాల అభిషేక్, అంగూరి శంకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కుటుంబానికి అండగా గ్రామం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



అకాల మరణంతో కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ బాధితులను రోడ్డున పడేసింది. ఆ కుటుంబము దిక్కుతోచని స్థితిలో ఉండగా గ్రామం బాధితులకు అండగా నిలిచింది. గ కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెందిన గుర్రం సుమన్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కనీసం కుటుంబ పెద్దకు అంత్యక్రియలు కూడా చేయలేని స్థితిలో ఉండడం చూసి, గ్రామ యువత చేయూతనందించింది. గ్రామ చత్రపతి యూత్ అధ్యక్షుడు లింగాల ప్రదీప్ రెడ్డి నిరుపేద కుటుంబానికి ఊరంతా అండగా నిలువాలని కోరగా గ్రామస్తులు స్పందించారు. వారు పోగుచేసిన రూ. 40 వేల నగదును మంగళవారం గ్రామస్తులు భాధిత కుటుంబానికి అందజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ కుటుంబానికి అండగా నిలిచిన యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల గ్రామం తో పాటు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుద్దాల అంబేద్కర్ సంఘమా ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు సీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొత్తగా పాలకవర్గం కొలువు తీరగా వారిని శాల్వాలతో సన్మానించారు. పలువురు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజ్, ఉప సర్పంచ్ శ్రీ రామోజీ సాయికిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాల ఎల్లయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దమ్ము రవి, వార్డు సభ్యులు, పలు పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘ సభ్యులు, మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి బోరు మోటర్ ఏర్పాటు

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**



రేణుక ఎల్లమ్మ ఆలయానికి బోరు, మోటర్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి బోరు, మోటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఎల్లమ్మ ఆలయానికి బోరు మోటార్ కు నిధులు కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి రూ. 1.80 లక్షల నిధులను మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో ఆలయ ప్రాంగణంలో బోరు మోటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ నిధుల మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సర్పంచ్ లక్ష్మారెడ్డి తో పాటు గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాషా తో పాటు వార్డు సభ్యులు, గౌడ కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



విద్యుత్ షాక్ తగిలి పాలిచ్చే ఆవు మృతి చెందిన సంఘటన వట్టిమల్ల గ్రామంలో చోటుచేసుకుంది. కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామానికి చెందిన గంగారం నాగరాజు కు చెందిన ఆవు విద్యుత్ షాక్ తో మృతి చెంది. రోజులాగే మంగళవారం గడ్డి మేపడానికి గ్రామ పరిసరాల్లోని పొలం వద్ద అవును కట్టేయగా, గడ్డి మేస్తూ తెగిపడిన విద్యుతూ తీగలకు తగిలి అక్కడిక్కడే ఆవు మృతి చెందింది. అటుగా వెళ్ళిన స్థానికులు చూసి యజమాని నాగరాజు కు సమాచారం అందించారు. నాగరాజ్ అక్కడికి చేరుకొని మృతి చెందిన ఆవులు చూసి బోరున విలపించాడు. పశు వైద్యులకు, పోలీస్లకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో రూ. 80 వేల విలువ గల ఆవు చనిపోయిందని బాధిత రైతుకు పరిహారం చెల్లించి, ఆదుకోవాలని ఉప సర్పంచ్ గంగారం సంపత్ కోరారు.

# శ్రీపాద సేవలు మరువలేనివి

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త

మంథని ముద్దుబిడ్డ ఆజాతశత్రువు మానవత విలువలకు ప్రమాణాలకు ప్రాణం ఇచ్చిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వారు పోషించిన పాత్ర ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన మహానేత సమాజానికి శ్రీపాద చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో శ్రీపాద రావు విగ్రహ దాత, మాజీ సర్పంచ్, పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై శ్రీపాద రావు విగ్రహానికి పూలుమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిబద్ధత, ఎంతో హుందాతనానికి విలువలకు మారుపేరుగా మా తండ్రి శ్రీపాదరావు నిలిచారని అన్నారు. మంథని నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం



పాటుపడిన మహానీయుడని మా తండ్రి ఆయన ఆశయ సాధన కోసం నియోజకవర్గంలో పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్,జిల్లా కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ మాట్లాడుతూ శ్రీపాదరావు స్మరించుకుంటూ వారు చేసినటువంటి సేవలను కొనియాడారు. శ్రీపాదరావు తనయలు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి ఆశ సాధనలో ఎల్లప్పుడూ ముందుంటు ఈ మంథని ప్రాంత అభివృద్ధి కోసం వారు కృషి చేస్తున్నారని రాష్ట్రంలోని అత్యధిక నిధులు తీసుకురావడంలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం శ్రీధర్ బాబు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు.దుద్దిల్ల శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎంతో హుందాతనానికి, విలువలకి మారుపేరుగా నిలిచారని అన్నారు.ఆయన 1999, ఏప్రిల్ 13న నక్సలైట్ల తూటాలకు బలయ్యారు. ఈ రోజున ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి,వర్ధంతి కార్యక్రమాలను జరపాలని తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నూరి రవీందర్,వార్డు సభ్యులు బావు స్వరూప కత్తెరసాల, పుదారి శ్రీనివాస్, బైరెడ్డి అనుషసతీష్, మార్కు చంద్రశేఖర్, కన్నూరి శ్రావణ్, శ్రీలం హర్షిత రామ్, టెంపుల్ చైర్మన్ ఆడపు రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి రమేష్, దాడి శ్రీనివాస్, పెంద్రు కమలాకర్ రెడ్డి, బాబు సదానందం, సది, జిల్లాల ఓదెలు, కొండపర్తి సతీష్, కన్నూరి కుమార్, ఉమ్మల లక్ష్మి, ఉమ్మల సమ్మక్క మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమానత్వ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్

రామగిరి ప్రభాతవార్త

కుల రహిత సమానత్వ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహానీయుడు డా,, బిఆర్ అంబేద్కర్ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కొనియాడారు.

డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీ లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కండే పోషం, కాటం సత్యం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి యాదవ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు సామాన్యులకు సైతం హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొట్ట బాపన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తోట చంద్రయ్య ,మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, సర్పంచులు చిందం మహేష్, ఇల్లందుల సంజీవ్,మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య ఎరుకల బాబురావు బుద్ధార్తి బుచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్టే తిరుపతి రెడ్డి జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకుడు మట్ట రాజ్ కుమార్,రామగిరి మండలం మాజీ యూత్ అధ్యక్షులుదాసరి శివ మహిళా ఉప అధ్యక్షురాలు జాగారి రజిత, తీగల సది, రేండ్ల కృష్ణమూర్తి, వేముల కనుకయ్య,అట్టే తిరుపతి రెడ్డి, పెద్ది సమ్మయ్య, పీవీ గౌడ్ బత్తుల రమేష్, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

రామగిరి ప్రభాతవార్త

బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలనీ రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆర్.జీ3 ఏ.పి.ఏ ఏరియాల ఆధ్వర్యంలో స్థానిక రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణం ముందు గల ప్రాంగణం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలకు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ గావించి జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు కలిగిన దేశం.అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు, కార్మిక వర్గాలు అభివృద్ధి



చెందుతాయని అంబేద్కర్ భావించి వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు. ఈ ప్రత్యేక అవకాశాలందు కుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు. డా:బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడని అన్నారు. జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.వేడుకల్లో భాగంగా జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని, గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు.ఈ వేడుకల్లో ఎస్వోటు జిఎం బి.వి.సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్.టి.లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఓబిసి సంఘాల నాయకుడు తుమ్మ మధుసూదన్, ఎస్.సి, ఎస్.టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, బాలంకూస్, భుక్య కిషన్ నాయక్, మలోత్ రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, అధికారులు ఐలయ్య, చంద్ర శేఖర్, ఉదయ్ భాస్కర్, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయాలి



రామగిరి ప్రభాతవా ర్త

గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ పోటీలను నిర్వహించి క్రీడాకారులను వెలికి తీయడం హర్షనీయమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల స్టేడియంలో శ్రీపాదరావు స్మారక కమాన్ పూర్ లీగ్ (కేపీఎల్) పోటీలను ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఇటీవల 8 జట్ల క్రీడాకారులను సయ్యద్ అన్వర్, అంబిరి శ్రీనివాస్, ఇనగంటి రామారావు, ముస్త్యాల దామోదర్, మెహరాజ్ ఖాన్, రెబల్ రాజ్ కుమార్, పీట్ల గోపాల్ ,కుక్క కుమార్ జట్ల యజమానులుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తాను బ్యాడ్మింటన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నానని క్రీడలను ప్రోత్సహించడమే తమ ధ్యేయమని అన్నారు, కమాన్ పూర్ లో స్థల సేకరణ చేస్తే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని అన్నారు,. మనదేశంలో క్రికెట్ ప్రాచుర్యం పొందిందని చాలామంది భారతీయులు క్రికెట్ ను అభిమానిస్తారని పేర్కొన్నారు. 28 రోజులపాటు కమాన్ పూర్ మండల కేంద్రంలో కేపీఎల్ పోటీలతో యువతకు ఉచ్చాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,సర్పంచులు రంగు సత్యం ,షీలారపు మల్లయ్య, బంగారు కళ్యాణి ,పోనగంటి కుమార్, నాయకులు ఇలాంటి భాస్కరరావు, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, పిల్లి శేఖర్, పిల్లి రాజు,కమ్మగొని చౌదరి,కటకం రవీందర్ చొప్పరి శేఖర్, గడ్డం శ్రీనివాస్, బాద్రాపు శంకర్, జంగేపల్లి శ్రీనివాస్(గేల్) బొజ్జ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు మార్కెట్ కమిటీ సభ్యులు

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మార్కెట్ కమిటీ సభ్యులు మంగళవారం విజ్ఞాన యాత్రకు తరలి వెళ్లారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు జెండా ఊపి విజ్ఞాన యాత్ర టూర్ ను ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రంలోని ఏపీఎంసీ హుబ్లీ , ధార్వాడ్ జిల్లా, మేజర్ ట్రేడింగ్ హబ్ పత్తి మరియు పల్లి , ఫుడ్ గ్రేన్స్, అలాగే ఏపీఎంసీ బ్యాడ్జి అవేరి జిల్లా ఫేమస్ మార్కెట్ ఎండుమిర్చి అమ్మకాలు, ఏపీఎంసీ గాడ్ ఏజ్ పత్తి మరియు ఉల్లిగడ్డ అమ్మకాల విధానాన్ని పరిశీలిస్తారు. తరలి వెళ్లిన వారిలోడైరెక్టర్లు సిద్ధం మురళీకృష్ణ, ప్రవీణ్ కుమార్ నాయక్, పుల్లెల సతీష్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, దాసరి గట్టయ్య, ముసుకుల నరేందర్ రెడ్డి, గుమ్మడి వెంకన్న ఉన్నారు.

## ఇంటర్ విద్యార్థిని ప్రతిభకు అభినందనలు

రామగిరి ప్రభాతవార్త

పన్నూర్ గ్రామానికి చెందిన కస్తూర్బా పాఠశాల విద్యార్థిని సాయిండ్ల అరుంధతి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఆమె 500 మార్కులకు 496 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను నమోదు చేసింది. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇజ్జగిరి సాకేత్ ఆధ్వర్యంలో మంగళవారం అరుంధతిని, ఆమె తల్లిదండ్రులు సాయిండ్ల రాయమల్లు స్వప్నలను వారి నివాసంలో కలిసి సన్మానించి అభినందించారు. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజం యొక్క కనీస బాధ్యత అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వసతులు లేకపోయినా,



పట్టుదలతో చదివితే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని అరుంధతి నిరూపించిందనీ ఇంటర్ ప్రథమ సంవత్సరంలోనే 496 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం సామాన్యమైన విషయం కాదనీ భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ ఆయన ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో జక్కుల రాజశేఖర్, రౌతు శివ కుమార్ పటేల్, ఆశ్రిత్ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**గొల్లపల్లి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా జై భీమ్ నిదాలలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు మండపం లోని వివిధ గ్రామాల్లో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.ఈ సందర్భంగా యువత డీజే పాటలతో "జై భీమ్" నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్ ఆలోచనలను స్మరించుకున్నారు. గ్రామపంచాయతీల వద్ద మరియు అంబేద్కర్ విగ్రహాల వద్ద స్థానిక సర్పంచులు ముఖ్య అతిథులుగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.మండలంలోని చందోలి గ్రామంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో జీబ్రా క్రాసింగ్‌లకు రంగులు వేసి ప్రజలకు భద్రతా సూచనలు



అందించారు.ఈ కార్యక్రమాలలో గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, మార్కెట్ ఛైర్మన్ భీమ సంతోష్, ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ తడగొండ విజయ్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చెవులమద్ది సంతోష్,మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి,ఉప సర్పంచ్ మారం రాజశేఖర్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్,సల్లూరి శోభన్ గౌడ్,మేడిపల్లి రామ్ రెడ్డి,కంకణాల వసంత, కాశ అంజలి గంగాధర్, జెల్ల అఖిల అనిల్ యాదవ్,నక్క స్రవంతి జమలాకర్,ముల్కల శిరీష శ్రీనివాస్,ఆకుల సుమన్ గౌడ్,గోలి గంగారెడ్డి,సిద్దెంకి లక్ష్మి మల్లారెడ్డి,మానాల శ్రీలత ,మ్యాక స్వామి,అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శిశు పోషణ మరియు గర్భిని బాలింతల పోషణ పక్వాడ కార్యక్రమం

**బుగ్గారం ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శకల్ల గ్రామంలో శిశుపోషణ బాలింతల గర్భిణి మహిళల పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా గర్భిణి మరియు బాలింతల కు తీసుకోవలసిన పోషకాహారాల గురించి వివరిస్తూ వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలంటూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడమైనది. వీరికి జంక్ ఫుడ్ మరియు ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వలన ప్లాస్టిక్ వాడటం వలన కూడా జరిగే అనారోగ్య కరమైన విషయాల గురించి అవగాహన సదస్సు తెలియపార్చారు. రక్తహీనత కు గురవుతూ ఎనిమియా అధికంగా ఉండి



వారు సమతుల్యమైన ఆహారం తీసుకుంటే వారికి భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుంట ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర పిల్లలు మరియు ఆశా వర్కర్స్, అంగన్వాడి సిబ్బంది గ్రామ సర్పంచ్ పర్స రమేష్ గ్రామ సెక్రటరీ రజిత తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బుగ్గారం ప్రభాతవార్త:**

బుగ్గారం మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. సమానత్వం, న్యాయం, విద్య ప్రాముఖ్యత గురించి ఆయన ఇచ్చిన సందేశాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ ,ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అక్బర్ , వివిధ గ్రామాల సర్పంచులు,



గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగనూరి నరస గౌడ్, దూడ జీవన్,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీత నక్కరాజు, టీడీపీ అధ్యక్షుడు పెద్దనవేని రఘున్న తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరువురాల ఆనందం పిలుపునిచ్చారు. పెగడపల్లి మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. .ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్,



సర్పంచులు ఒరుగల అరుణ శ్రీనివాస్, కాశెట్టి వీరేశం, జీల రాకేష్, ఎల్కటూరి రవి, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ కొత్తూరు బాబు,భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు బాలే అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోదుంపల్లి అంజయ్య, బొమ్మెన స్వామి, వైస్ చైర్మన్ సుమన్, చందు, సాగర్, రాజయ్య, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా విక్రయంపై పోలీసుల దాడి ఐదు లీటర్ల స్వాధీనం

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



పెగడపల్లి గ్రామంలో నిషేధిత గుడుంబా విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి అనుమానిత వ్యక్తి నివాసంలో తనిఖీలు చేపటారు.తనిఖీల సమయంలో ఆ వ్యక్తి వద్ద సుమారు ఐదు లీటర్ల నిషేధిత గుడుంబా లభించింది. వెంటనే పోలీసులు గుడుంబాను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నిషేధిత మద్య పదార్థాల విక్రయం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**త్రిపురారం,ఏప్రిల్ 14. ప్రభాతవార్త:.**

మండల కేంద్రంతో పాటు, మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామం లో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మంగళవారం తహశీ ల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు. ఆమె ఈ సందర్భంగా ధాన్యం రాసు లను పరిశీలించి రైతులు, నిర్వాహకులతో మాట్లాడారు. మండలంలోని మూడు పా క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు ఐకెపి ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున రైతులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు 17!! లోపు తేమ, తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. సకాలంలో కాంటాలు వేసి ఎగుమతులు, దిగుమతులను పర్యవేక్షి ంచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రైతులు నిర్వాహకులకు సహకరించి తమ దాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకుని కాంటాలు వేసేంతవరకు వారి బాధ్యత ని, నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోప్యా డి క్లీనర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఎం ఆ ర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, సీఈఓ గోవర్ధన్ సిబ్బంది నాగయ్య తదితరులున్నారు.

## కొత్తపేటలో విగ్రహ అంబేద్కర్ ప్రతిష్టాపన

**ఎండపల్లి ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 సందర్భంగా దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో అనేక చోట్ల ఆయన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి. మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక సమర సతకు ప్రతీక గా కొత్త విగ్రహాలను ఆవిష్కరిస్తారు. డాక్టర్ బి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కొత్తపేట గ్రామంలో సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో డాక్టర్ బి అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పిఏ సి ఎస్ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, గ్రామల సర్పంచులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, సిఐ, ఎస్సై, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

**ధర్మపురి,ప్రభాతవార్త.**



రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్ని ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఔన్నత్యం కోసం డాక్టర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని,వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. భారతదేశానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొల్ల భీమయ్య, బాదినేని రాజేందర్, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, అంబేద్కర్ సంఘం మండల కమిటీ చైర్మన్ అరికెళ్ల సతీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు నాగారం గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మైనర్లు వాహనాలు నడిపితే చట్ట రిత్తే చర్యలు తీసుకుంటామని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ హెచ్చరించారు.పెగడపల్లి మండలంలో మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతున్న ఘటనలపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వయస్సు తక్కువ ఉన్న బాలురు ద్విచక్ర వాహనాలు నడుపుతూ కనిపించడంతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో మైనర్ల వాహనదారిత్వాన్ని అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ముఖ్యంగా మైనర్ పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ సందర్భంగా వాహన యజమానులకు కూడా ఎస్సై గట్టి సూచనలు చేశారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, మైనర్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో నే గొప్ప ది భారత రాజ్యాంగం

**స్వేచ్ఛ సమానత్వం కలిగిన రాజ్యాంగం అనగారిన వర్గాల అభివృద్ధి**

**రాజ్యాంగంతోనేజగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భరత రాజ్యాంగం అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి అనంతరం ఏర్పాటు చేసిన వేదిక వద్ద గల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ**

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు.యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ఏర్పడిన ప్రభుత్వాలు అభివృద్ధి మరియుసంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి రాజ్యాంగం అందించిన అవకాశాలను ఉపయోగించుకొని వ్యక్తిగతంగా ఎదిగి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచాలని కోరారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ స్మృతి వరం అంబేద్కర్ స్టడీ సర్కిల్, అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షి ంచేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా తెలుసుకోవాలని అన్నారు. అలాగే, డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. అనంతరం ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరిని కోరారు.అంతకుముందు అంబేద్కర్ జీవిత చరిత్ర మహనీయుల గొప్పతనం గురించి వివిధ కుల సంఘాల ప్రతినిధులు ఉపన్యసించారు.అంతకుముందు ఖికళాజాతఖి కళాకారుల బృందం చే అంబేద్కర్ మహనీయుని గొప్పతనం గురించి పాటలు పాడి అందరిని అలరించారు.

అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, డిఎఫ్ఓసురేష్, డి పి ఆర్ ఓ నరేష్, జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కౌన్సిలర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.





# సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం కల్పించిన మహోన్నత వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :*

సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప




మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు. భారతీయ సమాజంలో కూడా దళితులు, పేదలు, మహిళల కు సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి గా అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయిని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమ లో డిఎస్పి వెంకటరమణ,శీతీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ ,సైదులు, ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# శాతవాహనలో ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

**సామాజిక న్యాయం కొరకు పోరాడాలి వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్**

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

శాతవాహన విశ్వవిద్యాలయ లైబ్రరీ ఆడిటోరియంలో మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి, కొమరం భీమ్ జన్మదిన వేడుకలను వారి చిత్రపటాలకు పూలదండలతో సత్కరిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో మహనీయులంతా జన్మించారని వీరి జన్మదినాలను జరుపుకోవడంతో పాటు దేశంలో కుల, మత,జాతి, వర్గ, విభేదాలను రూపుమాపడానికి అవకాశం కలుగుతుందని తెలియజేశారు. ముఖ్యఅతిథి వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వీరంతా మహనీయులు కావడానికి ఎన్నో రకమైన ప్రయాసలు కష్టాలు,అడ్డంకులు ఎదుర్కొన్నారని అలాంటి పరిస్థితులు తర్వాతి తరం వారికి రావద్దని కఠోరంగా శ్రమించి సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు. వారి బాటలో నడిచి మహనీయుల ఆశయాలను సజీవంగా ఉంచడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. మహనీయులంతా స్వేచ్ఛ, సమానత్వం,విద్య,చైతన్యం, సామాజిక న్యాయం కోసం తమ జీవితాలను అంకితం చేశారని వీరిని మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని తెలియజేసారు. కీలక ఉపన్యాసకులుగా వచ్చేసిన ఆచార్య కృష్ణయ్య డిన్ ఇంజనీరింగ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అనగారిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని దాని కొరకే భారత రాజ్యాంగాన్ని రాసారని,ఆయన దార్శనికతకు మనమందరం అలవాటు చేసుకోవాలని అన్నారు. వారి త్యాగాలు మనకు ఆదర్శమని వారి కలలను సాకారం చేయడానికి కలసికట్టుగా ముందుకు సాగాలని తెలిపారు.ప్రత్యేక అతిథి, చరిత్ర పరిశోధకులు ఆచార్య అడపా సత్యనారాయణ మాట్లాడుతూ మహనీయులలో జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పాత్ర ఎంతో ఉందని వారు సమసమాజ నిర్మాణానికి విద్య ముఖ్యమని గుర్తించి ఆ దిశగా కృషి చేశారన్నారు.అసమానతలను రూపుమాపడానికి సమానత్వాన్ని తీసుకురావడానికి జ్ఞానాన్ని సంపాదించడానికి విద్య చాలా అవసరమని తెలియజేస్తూ మొదటి ఉపాధ్యాయులైనారని వారి జీవితాలను ఆశయంగా తీసుకొని పని చేయడమే మన ప్రధాన కర్తవ్యం అని పిలుపునిచ్చారు. ఓఎస్డి టు విసి డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ మహనీయుల జన్మదినాలను జరుపుకోవడంతో వారు సమాజానికి చేసిన కృషిని గుర్తించాలని లైబ్రరీ ఆడిటోరియానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం చాలా ఆనందకరమని అన్నారు. జయంతి ఉత్సవాల నిర్వాహకులు డా.పద్మావతి మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను మహనీయులు తమ పోరాటంతో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేశారని వారి జీవితాలను మార్గదర్శనం చేసుకోవడమే మనం వారికి ఇచ్చే అసలైన నివాళులన్నారు. బీసీ సెల్ సంచాలకులు డా.సరసిజ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఫూలే, అంబేద్కర్లు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షి ంచడానికి కృషి చేశారని కొమరం భీమ్ గిరిజనుల హక్కుల కొరకు పోరాటం చేశారని సావిత్రిబాయి స్త్రీల చదువు కొరకు తన జీవితాన్ని ధారపోసారని ఇలాంటి వారి స్ఫూర్తితో మన ముందుకు వెళ్లాలని తెలియజేస్తూ తాను రచించిన పుస్తకాన్ని విడుదల చేసారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఉదయం ఏడు గంటలకు జయంతోత్సవాలను పురస్కరించుకొని 2కే రన్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభం చేశారు. విద్యార్థులు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఈ మనోహర్, డా. శ్రీరంగప్రసాద్ పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, డా. శ్రీవాణి, డా. హుమేరా, డా. మనోజ్, డా.విజయప్రకాష్, డా.తిరుపతి, డా.నరేష్ డా.లక్ష్మీ ృనారాయణ, డా. కిరణ్, డా. జోసెఫ్, డా. రవి, శ్రీ విద్య, అధ్యాపకేతర బృందం భీమయ్య, చంద్రశేఖర్,కూతడి శ్రీను, సంధ్య,రాజేశ్వరి,గంగా చారి, సంతోష్, జ్ఞానేశ్వర్, విద్యార్థులు శివ దీపక్ మహేష్ రాకేష్ సాత్విక్ విశ్వవిద్యాలయంలోని వాణిజ్య, సైన్స్, న్యాయ, ఆర్ట్స్ కళాశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మనం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచ న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



మంథని ప్రభాతవార్త:

సమాజం లో గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన అని ఆనాడు ఆ ఆలోచన చేసిన మహత్మాజ్యోతిరావు పూలేను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలో అంబేద్కర్‌నగర్ ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటి వరకు మహనీయుల చరిత్రను తెలుసుకోమో అప్పటి వరకు చరిత్రను సృష్టించలేమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బన్నెచెరువు నుంచి నీళ్ల అంబేద్కర్‌కు తీసుకు వచ్చామని, నేడు మూడేళ్ల కాలంలో చుక్కనీరు రాకుండా చేశారన్నారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుంటే ఇక్కడ అధికారం కోసం ఎన్నికల సమయంలో అంబేద్కర్ ఫోటోలు ఫ్లెక్సీలో పెట్టి అధికారంలోకి వచ్చినతర్వాత ఎక్కడా ఫోటోలు కన్పించడం లేదన్నారు. రాజ్యాంగంలో పదేండ్ల వరకు అందరు సమానం కావాలని ఉంటే 75ఏండ్ల తర్వాత కూడా ఇండ్లు, పెన్షన్ ఇచ్చినం అని మంత్రి చెప్పుకోవడం ఎంత అవమానమో అని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే నరికేస్తమని బెదిరిస్తున్నాడని ఇండ్లు కూలిగొట్టినంత ఈజీ కాదు నరికేస్తమని మాట్లాడటం అని అన్నారు. అట్టడుగు వర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులే తమకు ఆదర్శమని, ఆ దిశగానే పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నాల లో అంబేద్కర్ జయంతి వేడుకలు



మంథని రూరల్ ప్రభాతవార్త :

మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాణ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను వివక్షను నిర్మూలించడానికి అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ నవభారత నిర్మాణానికి భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాల ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి, వంగల కీర్తన, రామగిరి సంపత్ ,కావటి రజిత, పర్శవేనా అనిల్, పంచాయతీ సెక్రెటరీ మధుకర్ ,ఆశా వర్కర్ పుష్ప,గ్రామస్తులు , శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు పాల్గొన్నారు

## రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలి

ముత్తారం, ప్రభాతవార్త:

రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని ముత్తారం ఎస్.ఐ ఎన్.రవికుమార్, సర్పంచ్ గడ్డం రాజేశం పేర్కొన్నారు. మంగళవారం ముత్తారం మండలం జిల్లెల్లపల్లి గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్.ఐ రవికుమార్ రోడ్డు భద్రత నియమాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఎస్.ఐ రవికుమార్‌ను సర్పంచ్ గడ్డం రాజేశం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబును సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ కోరారు. సోమవారం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు ఇతర కార్యకలాపాల కోసం ఐకేపీ సెంటర్‌కు శాశ్వత స్థల సేకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మురికినీటి పారుదల కోసం డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్మాణం లేదా ఆధునీకరణ చేపట్టాలని, వీధి దీపాల ఏర్పాటు, ఇతర విద్యుత్ సౌకర్యాల మెరుగుదల కోసం నిధులు కేటాయించాలని వివరించారు. దీనిపై మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని సర్పంచ్ పేర్కొన్నారు.

## ఖానాపూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



మంథని రూరల్ ప్రభాతవార్త :

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు జంజర్ల నరేష్ మాజీ ఉపసర్పంచ్ జంజర్ల చందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మాదరి వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ నాలుగో వార్డు సభ్యులు అమ్మకుంటి రమేష్, ఐదో వార్డు సభ్యులు జంజర్ల శ్రావణ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఖానాపూర్ యాదవ కింగ్స్ అధ్యక్షులు సందెవెన పోషం, యూత్ కాంగ్రెస్ నాయకులు నారామల్ల రాకేష్, నాయకులు కనగంటి రాజబాబు, నారామల్ల నరేష్, పందుగ దేవరాజ్, రాపాక సదయ్య, అమ్మకుంటి శంకరయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సమానత్వం న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఆయన చూపిన విద్య పొందండి పోరాడండి సంఘటితంగా ఉండండి అనే సందేశాన్ని యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రామగిరి ప్రభాతవార్త

డా,, బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు రామగిరి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం తో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయల లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని అట్టడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి దేశ ప్రజలందరికీ రక్షణ కవచం లాగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ఆయా గ్రామాల సర్పంచ్ లు పల్లె ప్రతిమ పివి రావు, కొండవేన దివ్య సుధాకర్, సుంకరి మహేందర్, రేండ్ల శారద కుమారస్వామి, మంతెన చంటి, వనం రామచంద్ర రావు,చిందం మహేష్, కొండ మంజుల శ్రీనివాస్, ఇల్లందుల సంజీవ్, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, వీరగోని రమాదేవి శ్రీనివాస్, తాండ్ర యమునా శ్రీనివాస్, ముస్కుల నరేందర్ రెడ్డి, రొడ్డ మోనిక కుమార్, కన్నూరి రవీందర్, తో పాటు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వేసవి ఎండల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి




ముత్తారం, ప్రభాతవార్త:

వేసవి ఎండల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి పేర్కొన్నారు. మంగళవారం ముత్తారం మండలం లక్కారం గ్రామ పంచాయతీ చౌరస్తాలో గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ అత్తే చంద్రమోళి ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్తే చంద్రమోళి మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగపల్లి సిందూర, మదసి స్రవంతి, బూడిద ప్రసాద్, అగ్గిమళ్ళ కొముర య్య, రామగిరి రాజబాబు, పంచాయతీ కార్యదర్శి దిలీప్, గ్రామ పంచాయతీ సిబ్బంది రమేష్, నారాయణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత బాటలో పయనిద్దాం

మ్యుత్తారం, ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చూపిన బాటలో పయనిద్దామని ఖమ్మంపల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. జయంతి సంబరాల్లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో మరమ్మతులకు గురైన వాటర్ ప్లాంట్లను బాగు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సతీష్, నా రోజు రమేష్, వేల్పుల మల్లేశ్వరి, శ్రీశైలం, మంథని రాజేశ్వరి, సమ్మయ్య, మంత్రి, దుర్గమ్మ, నరసయ్య, సెక్రటరీ బద్రి నాయక్, మాజీ ఎంపీపీ చంద్రగిరి దుర్గయ్య, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య, సమ్మయ్య, నరసయ్య, రమేష్, ఆశ వర్కర్లు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు





**రామగిరి ప్రభాతవార్త**

రామగిరి మండలం లోని సెంటనరీకాలనీ ఐఎన్టియుసి భవనంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రామగిరి మండలం బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాగ పెల్లి గ్రామ సర్పంచ్ కొండావేణ దివ్య సుధాకర్,ముస్త్యా లగ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ తో పాటు మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, కొండవేన ప్రభాకర్, తో పాటు తదితరులు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరికి మంత్రి శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు ముస్త్యాల వార్డు సభ్యులు గ్రామ బిఆర్ఎస్ నాయకులు గోశిక విజయ్ కుమార్ దేగ సందీప్, ఊదురుకోట లక్ష్మణ్, సురేష్, నీలం శ్రీనివాస్, రాజయ్య, ఓదెలు నరేష్ వెంకటి సంపత్ చంద్రయ్య తదితరులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలను ఆకర్షిస్తోందనీ ఆయా గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా వారు అనుకున్న విధంగా అభివృద్ధి జరగకపోవడంతో, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని నమ్మి ముందుకు వచ్చిన వీరందరికీ నేను హృదయపూర్వకంగా ఆహ్వానం పలుకు తున్నానన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, గ్రామాల పరంగా కావలసిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అలాగే మా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ మరియు మా సోదరులందరూ కలిసి ఈ నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నా మన్నారు.ఈ సందర్భంలో మేము చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామనీ,అనేక మంది రాజకీయాల్లోకి రావాలని ఆలోచిస్తున్న ఈ తరుణంలో, మేము మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని ఒకటి తర్వాత ఒకటి అమలు చేసి, తిరిగి ఎన్నికలకు ముందు అన్నింటినీ పూర్తి చేసి మళ్లీ ప్రజల ముందుకు వెళ్తామని అన్నారు.వారి బిఆర్ఎస్ పార్టీ పరంగా ఏమీ అమలు చేయకపోయినా,రెండు సార్లు ప్రభుత్వం లోకి వచ్చిన సంగతి తెలిసిందేననీ అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటూ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తూమేము చెప్పిన ప్రతి మాటపై నిలబెట్టుకునే ఈ తరుణంలో సర్పంచులు కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రజల్లో ఏ విధమైన నమ్మకం పెరుగుతోందో తెలియజేస్తుందన్నారు. ఇది ఈ ప్రాంతంలో మాత్రమే కాదు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్న మార్పు అనికాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకంతో ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వకంగా ఆహ్వానం పలుకుతూ, అభివృద్ధి లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో.. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పేరాల మహేశ్వర రావు ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, సర్పంచ్ చిందం మహేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట చంద్రయ్య, ఆరెల్లి కొమురయ్య గౌడ్,కండె పోషం, కాటం సత్యం, మల్లారెడ్డి విజేందర్ రెడ్డి, ఉడుత శంకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామగిరి ప్రభాత వా**

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు రామగిరి మండల కేంద్రంలో సెంటనరీ కాలనీ లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు డా, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన అంబేద్కర్ ఎన్నో సామాజిక అవమానాలను ఎదుర్కొని, అపారమైన జ్ఞానాన్ని సంపాదించి, అణగారిన వర్గాల కోసం పోరాడారని స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగం రాసి, చట్టం ముందు అందరూ సమానులేనని నిరూపించారని.కులరహిత, సమానత్వ సమాజ స్థాపన కోసం ఆయన కృషి చేశారని విద్యను ఆయుధంగా మార్చుకోవాలని ఆయన యువతకు సందేశమిచ్చా రన్నారు.అంబేద్కర్ ఆశయాలను నిజం చేయడం, అంటే సామాజిక న్యాయాన్ని పాటించడం, మన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, వైస్ ప్రెసిడెంట్ ఇరుగురాల సంపత్, కార్యదర్శి కొత్త కమలాకర్, మహిళా అధ్యక్షురాలు రొడ్డ వరలక్ష్మి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు మైదాపు సందీప్, ఎస్సీ మోర్చా నాయకులు రసూరి అరుణ్ కుమార్ పాలుగోన్నారు

## అట్టడుగు వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ జీవితం అంకితం....

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సుల్తానాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా పంచశీల జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు న్యాతరి ప్రభాకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యంగా అంటరానితన నిర్మూలనలో అంబేద్కర్ పాత్ర అపారమని, అట్టడుగు వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు రిజర్వేషన్ విధానాన్ని అందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి కోసం రూ.50 లక్షలతో ఐర్లాండ్ పనులు చేపడుతున్నామని, రానున్న అంబేద్కర్ జయంతి నాటికి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, ఉట్ల వరప్రసాద్, కల్లేపల్లి జానీ,సర్పంచులు, అంబేద్కర్ సంఘ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

---

# పలు గ్రామాలలో బి.ఆర్. అంబేద్కర్ జయంతి.

**ఓదెల,ప్రభాతవార్త:**

భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలో పొత్కపల్లి, గుంపుల, గుడెం,అన్ని గ్రామాల్లో "అరైవ్అలైవ్ రోడ్స్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎస్ ఐ దీకొండ రమేష్, గ్రామ సర్పంచులు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం దేశంలోఅంటరానితనం నిర్మూలన కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అనేది నేటి సమాజం గుర్తించాలి. ఈ రోజులలో పేద బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ ఫలితాలు పొందుతున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానే



అని నేటి తరం యువత గ్రహించాలని రాబోయే రోజులలో అంబేద్కర్ యొక్క ఆలోచనలు ఆశయాలను కొనసాగిస్తూ భవిష్యత్తు తరాలు ముందుకు సాగాలని వారన్నారు అనంతరం ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ట్రాఫిక్ నియమాలుపై అవగాహన కల్పించారు ఎస్సై మాట్లాడుతూ టూవీలర్‌లపై హెల్మెట్ తప్పనిసరి వాడటం (రైడర్, పిల్లర్ ఇద్దరికీ). కార్/లారీలలో సీట్ బెల్ట్ వాడాలని హైవేలపై 80100 కి.మీ., గ్రామీణ రోడ్లపై 4060 కి.మీ వరకు పోవాలని మద్యం సేవించి డ్రైవింగ్ నిషేధం (0.00 టాలరెన్స్). మొబైల్ ఫోన్ ఉపయోగం లేకుండా డ్రైవింగ్. సిగ్నల్స్, ఓవర్‌టేకింగ్, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించటం. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాల నివారణ. గ్రామస్తులకు సురక్షిత రోడ్డు వాడకం, ప్రమాద నివారణకు వ్యక్తిగత బాధ్యత తీర్చిదిద్దేలా ప్రతిజ్ఞా చేయించారు "అరైవ్అలైవ్ ఉద్యమంలో భాగంగా రోడ్డు మరణాలను 30 తగ్గించే లక్ష్యంతో ఓదెల మండల వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు ఈ కార్యక్రమాలలో పొత్కపల్లిలో సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, మాజీ సర్పంచ్ లు డాక్టర్ డి రాజన్న, ఆళ్ల రాజిరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్, బిజెపి జిల్లా నాయకులు శనిగర రమేష్,గుంపుల లో సర్పంచ్ ఊరకొండ సమ్మక్క, ఊరకొండ వినయ్, ఉప సర్పంచ్ గూడెం లో సర్పంచ్ చిట్ల రమేష్ బయమ్మపల్లి లో సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు వివిధ గ్రామాల అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

---

## ఘనంగా భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిపిన కార్యక్రమంలో వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొని, ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ..మన భారతదేశ చరిత్రలో ఒక మహానుభావుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాం.ఆయన 1891 ఏప్రిల్ 14న జన్మించారు.ఆయన కేవలం ఒక గొప్ప నాయకుడు మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్చిన మహోన్నత సంస్కర్త.అంబేద్కర్ చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు.అయినప్పటికీ విద్యనే ఆయుధంగా చేసుకుని ప్రపంచంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించి,మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపకర్తగా నిలిచారు.అందుకే ఆయనను భారత రాజ్యాంగ పితామహుడు అని గౌరవంగా పిలుస్తారు.అంబేద్కర్ ఒక ముఖ్య లక్ష్యంతో సమాజంలో సమానత్వం నెలకొల్పి,ప్రజలను చైతన్య పరిచారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ఈరోజు మనం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని,అంబేద్కర్ కులవ్యవస్థను వ్యతిరేకిస్తూ,ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన పోరాడారు.మహిళల హక్కులు,కార్మికుల హక్కులు,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు అపారమైనవి.మన దేశం ప్రజాస్వామ్యంగా అభివృద్ధి చెందడానికి ఆయన చేసిన కృషి అమూల్యం.ఈ రోజు మనం ఆయన ఆశయాలను గుర్తు చేసుకుని,మన జీవితాలలో అమలు చేయాలి.విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి,సమానత్వాన్ని గౌరవించాలి, సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి కృషి చేయాలి. చివరగా, అంబేద్కర్ మార్గాన్ని అనుసరించడం ద్వారా మన దేశాన్ని మరింత గొప్పగా మార్చుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాతకుల అనూష,ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,కొమ్మ పోశాలు,తాహసిల్దార్ గిరి,ఎంపీడీవో పద్మజ,ఎస్సై సిహెచ్. సనత్ కుమార్,ఎంపీఓ శేషయ్య సూరి,ఆర్ ఐ భవాని ప్రసాద్,మానుమండ్ల శ్రీనివాస్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

గోదావరిఖని , ప్రభాతవార్త:

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన, వక్రత పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. శాతవాహన యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వ్యాసరచన పోటీలో ఎంసీఏ విద్యార్థిని కే భవాని ప్రథమ బహుమతి సాధించగా, ఎంబీఏ విద్యార్థి జీ దయాకర్ ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాడు. అలాగే వక్రత పోటీలో ఎంబీఏ విద్యార్థి అలుగువెల్లి ఉభయ రెడ్డి మొదటి బహుమతి గెలుచుకోగా, కె గీతాంజలి రెండవ బహుమతిని సాధించింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, ఓఎస్డీ డాక్టర్ హరికాంత్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కే పద్మావతి, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సరసిజలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. మనోహర్, అధ్యాపకులు డాక్టర్ యాట ప్రసాద్, డాక్టర్ రవి శ్యాం కుమార్, జ్యోతి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబికా, డాక్టర్ రఘుపతి, రవీందర్, రమ్యశ్రీ, అనిల్ కుమార్ అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీవాణి కళాశాల విద్యార్థుల ప్రతిభ...

సుల్తానాబాద్, ప్రభాత వార్త:

ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రత్యేక సభను నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎలాంటి



లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో లీశిది విభాగంలో కె.మనుజా 988/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, కె.అక్షిత 976, జి.సాహితి 971 మార్కులతో ప్రతిభ కనబరిచారు. తీ।శిది విభాగంలో వి.ప్రతీక్ష 981 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. పి.అక్షయ 975 మార్కులు సాధించింది. దినిది విభాగంలో చుక్క శిరీష 915 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరంలో లీశిది విభాగంలో టి.వర్షిణి 449/470, జి.అవంతిక 421/470 మార్కులు సాధించారు. తీ।శిది విభాగంలో వి.శ్రీనిధి, ఫాతిమా 402/440 మార్కులు సాధించగా, కె.అనన్య 400 మార్కులు సాధించింది. దినిది విభాగంలో కె.అరవింద్ 457/500 మార్కులతో ప్రతిభ చాటుకున్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ శశాంక చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్, బండారి కమలాకర్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిమ్మ వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలోని నిమ్న, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అనంతరం ఇటీవల బార్ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికైన చందాల శైలజను, క్రీడా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అసంపల్లి రవీందర్‌ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ, నాయకులు కుడిది వెంకటేష్, ముచ్చకుర్తి కుమార్, గజ్జెల ప్రసన్న, చెలికల పద్మజ, ముక్కెర అంజలి, జవ్వాజి శ్రీనివాస్, దాట్ల కిరణ్ కుమార్, షానవాజ్ ఖాన్, చిదురల రమేష్, మార్కాపురి తిలక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి, ఎస్. సంజయ్ కుమార్, ఎన్. కిషన్ రావు, కొసన శ్రీనివాసరావు, పూర్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కోటీశ్వరులు కావడమే ధ్యేయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి కోటీశ్వరులు కావడమే ప్రభుత్వ



ధ్యేయం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి వీ హబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళా సాధికారతకు వీ హబ్ ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని, మహిళలు చిన్న యూనిట్లు ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగాలన్నారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఆధునిక విద్యను అందిస్తున్నామని, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో యువతకు శిక్షణ ఇచ్చేందుకు పెద్దపల్లి, రామగుండం, మంథని, సుల్తానాబాద్ మండలాల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ఏర్పాటు చేసి నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్ హెచ్ జీ మహిళలు తమ ఉత్పత్తులకు క్వాలిటీతో పాటు ప్యాకేజింగ్, బ్రాండింగ్‌పై దృష్టి పెట్టాలని, వీ హబ్ ద్వారా వారికి మార్కెటింగ్ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ విప్ చింత కుంట విజయ రమణారావు మాట్లాడుతూ మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకింగ్ అవసరమని, గత ప్రభుత్వం వదిలేసిన వడ్డీ లేని రుణాల బకాయిలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తోందన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి కొత్త భవనాన్ని 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి స్కూల్ పాఠ్యాంశాల్లో ఏఐ టూల్స్‌ను ప్రవేశపెడతామని, మంథనిలో మరో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని మహిళా సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం రామగుండంలో కూడా వీ హబ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండి శివ ప్రసాద్, వీ హబ్ సీఈఓ సీత, డీఆర్డీఓ కాళిందిని, పాల్గొన్నారు.

# ఐక్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



గోదావరిఖని ,ప్రభాతవార్త:

పదకొండవ డివిజన్ ప్రజా ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు కాసిపేట శివాజీ, లంక సురేష్, గడ్డం శంకర్, మంథని మూర్తి, లంక నరేష్, లక్క శ్రావణ్ గౌడ్, బొల్లి మహేందర్, లంక సదయ్య, డిష్ రాజేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని వారు పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ వేడుకల్లో బస్తీవాసులు, విద్యార్థులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ ఆశయాలే సమాజ అభివృద్ధికి మార్గం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

అంబేద్కర్ ఆశయాలే సమాజ అభివృద్ధికి మార్గం అని సర్పంచ్ ఉప్పు లక్ష్మీ అన్నారు. మండలంలోని మంచరామి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పు లక్ష్మీ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# లావాదేవీల్లో పారదర్శకతకు సీసీ కెమెరాలే ఆయుధం...



సుల్తానాబాద్, ప్రభాతవార్త:

స్వర్ణకారుల వ్యాపారాల్లో పారదర్శకతను పెంపొందించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రికవరీ కేసులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ, బంగారం వ్యాపారంలో జరిగే ప్రతి లావాదేవీ స్పష్టంగా నమోదు చేయడం అత్యంత అవసరమన్నారు. ఇందుకోసం స్వర్ణకారులు తమ దుకాణాల్లో రిజిస్టర్లు నిర్వహిస్తూ కొనుగోలు, అమ్మకాల వివరాలను నమోదు చేయాలని సూచించారు. దుకాణాలకు వచ్చే కస్టమర్ల వివరాలను సరిచూసుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే నివారించవచ్చని చెప్పారు. వివాదాస్పద లేదా అపరిచిత వ్యక్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరమని, అందుకే ప్రతి దుకాణంలో అవి తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లావాదేవీల కోసం వచ్చే వ్యక్తుల ఆధార్ కార్డులను పరిశీలించి, అవసరమైతే జిరాక్స్ కాపీలు తీసుకోవాలని తెలిపారు. పెద్ద మొత్తంలో బంగారం లావాదేవీలు చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కుటుంబ నేపథ్యాన్ని కూడా గమనించాలని ఎస్సై సూచించారు. అపరిచితులతో వ్యాపారం చేసే విషయంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. గతంతో పోలిస్తే రికవరీ కేసులు తగ్గుముఖం పట్టాయని, పోలీసులు అకారణంగా ఎవరినీ వేధించరని స్పష్టం చేశారు. స్వర్ణకారులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజీ రాజు, కోశాధికారి కనపర్తి భాస్కర్, గౌరవ అధ్యక్షుడు వెంకట నరసయ్య, ముఖ్య సలహాదారు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), అలాగే జిల్లా, మండల నాయకులు పోలాస సత్యనారాయణ, ఈశ్వర చారి, రామ్మూర్తి, కట్ట నాగేశ్, రాజమోళి, శ్రీధర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ :మంత్రి దుద్దిళ్ల

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మనం పొందే ఏ పదవులైనా ఆయన బిక్షేనని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లిలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ భారత దేశంలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పుట్టడం మన దేశానికే ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి ముందుకు తీసుకుని వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తేరు చేద్దామని, ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరఫున మంజూరు చేస్తామని, ఈ నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగ



పడుతుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలనే మంత్రి కలెక్టర్ కు సూచించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో తమ నాయకుడు రాహుల్ గాంధీ నిత్యం పనిచేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు తాము నిరంతరం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వర్గానికి తమ హక్కులు తెలియజేసే స్వాతంత్రాన్ని అందించిన రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టామని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ గైడ్ లైన్స్ యథా విధంగా అమలు



చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతి గొప్ప ప్రజాస్వామ్య రూపంతో అతి పెద్ద రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని ప్రభుత్వ విప్ తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన వెంటనే చేయాలని ప్రభుత్వ విప్ మంత్రి ను కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరి అభివృద్ధి కోటి రూపాయలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ



సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, నిధులను అందిస్తుందని, ఎస్సీ ఎస్టీ కులాల వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ, ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి, ఆర్డిఓ గంగయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం.రవీందర్, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మామిడిపల్లి బాపయ్య టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సిపిఐ జిల్లా అధ్యక్షులు తాండ్ర సదానందం, కమిటీ వైస్ చైర్మన్లు ఆరెల్లి మల్లేష్, బొంకురి కైలాసం,అంబాల రాజేందర్ బొంకూరి నరేందర్, కుక్క అశోక్, బొంకూరి నవీన్ బాబు, కౌన్సిలర్స్ మొలుగూరి కమల్, కొమ్ము సుధాకర్, గుజ్జుల కుమార్, ఈర్ల స్వరూప తదితరులున్నారు.

# రామగుండంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌కు హామీ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఐ టి , పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళ వారం నిర్వహించిన అంబేద్కర్ జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , గ్రూప్ వన్ , టూ , త్రీ , ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ,హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు.స్థానిక ఎం ఎల్ ఎ విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవసరమైన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయ జరగాలని , మహిళల గౌరవం , ఆత్మాభిమ్నాన ఇనుమడించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామగుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. పార్టీల కతీతంగా అర్హులదరికీ ఇందిరమ్మ



ఇండ్లుమంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ధి, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ పరంగా ముందుకు తీసుకెళతామని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ఘనత డా. బి . ఆర్ . అంబేద్కర్ దని అన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ నిరుపేదలకు , మహిళలకు సంక్షేమ ఫలాలు దక్కేలా పని చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో ఇప్పటికే 2300 మందికి ప్రయోజనం కలిగేలా రూ 15 కోట్ల రూపాయల సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మహిళలు నుందుకు వస్తే రూ 30లక్షల నుండి రూ 3.00 కోట్ల రూపాయల వరకు కూడా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన ప్రోత్సాహిస్తామని అన్నారు. దళిత వాడల్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సిమ్స్ వైద్య కళాశాలకు వెళ్ళే దారిలో సింగరేణి అధీనం లో ఉన్న నిరుపయోగ స్థలాన్ని అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ పార్కులో రెండు అంతస్థులపైన 20 అడుగుల ఎత్తు లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రెండతస్థుల భవనాన్ని నాలెడ్జ్ సెంటర్ గా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎన్ టి పి సి స్వాధీనం లో ఉన్న ఖాజిపల్లి లోని 16 ఎకరాల స్థలం అప్పగిస్తే అంబేద్కర్ నాలెడ్జ



సెంటర్ కు శాశ్వత భవనం నిర్మిస్తామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నామ మాత్రంగా నిర్వహించే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో బిజీ కార్యక్రమలున్నప్పటికీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అత్యంత ప్రాధాన్యమిస్తూ రామగుండం నగరంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరం పై శ్రీధర్ బాబుకు అభిమానం ఎక్కువని అన్నారు. రామగుండం నగర అభివృద్ధికి ఏమీ అడిగినా కాదనకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయిస్తారని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకోవాలని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు , పేదలు పైకెదగాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా భారత రాజ్యాంగం లోని ముఖ్య



లక్షణాలను పేర్కొంటూ మాజీ బి సి కమిషన్ ఛైర్మన్ బి. సి. రాములు రూపొందించిన పుస్తకాన్ని సభికులకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అంబేద్కర్ ప్రజలకు కల్పించిన హక్కులు , భాద్యతలు రాజ్యాంగ గొప్పతనం ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ అరుణ శ్రీ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా సభికులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. మేయర్ , కమిషనర్ స్వయంగా వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేసిన ఘనమైన ఏర్పాట్లను , భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాల పుస్తకాన్ని పంపిణీ చేయాలనే ఆలోచనను మంత్రి , ఎం ఎల్ ఎ అభినందించారు. మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. అంబేద్కర్ పై తెలంగాణ కళాజాతాల బృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్ తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు , ఉత్సవ కమిటీ ప్రతినిధులు క్నాపెల్లి సతీష్ , మైస రాజేష్ , న్యాతరి రాయమల్లు , కొంకటి లక్ష్మణ్ ,ప్పోష , వివిధ పార్టీల నాయకులు , మెప్మా ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్‌జి-1లో అంబేద్కర్ జయంతి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**సింగరేణి ఆర్‌జి-1 పరిధిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరణ చేపట్టారు. ప్రత్యేక సభలో అంబేద్కర్ ఆశయాల సాధనపై పలువురు ప్రసంగించారు. సమానత్వం, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చేశారు. పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రోడ్డు భద్రతపై సమగ్ర చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలి: జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రోడ్డు భద్రతపై సమగ్ర చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం పెద్దపల్లి కమాన్ ప్రాంతంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న రోడ్డును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రామ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. కమాన్ ఏరియాలో ప్రమాదాల నివారణకు అధికారులు తక్షణమే స్పందించి నివారణ మార్గాలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం ఇబ్బందులకు గురవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు, వేగ పరిమితి హెచ్చరిక బోర్డులను అమర్చాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనదారులకు రోడ్డు స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ స్టికర్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సిగ్నల్స్ సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల రహిత ప్రాంతంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎసఐ లక్ష్మణ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు అవగాహన.

ఓదెల, ప్రభాతవార్త:



భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఓదెల మండలంలో పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి, గుంపుల, గుడెం, బాయమ్మపల్లి, కొలనూర్ అలాగే పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో "అరైవ్అలైవ్ రోడ్స్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రములో 18 ఏళ్ల లోపు మైనర్‌లు డ్రైవింగ్ చేస్తున్న వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం 3 సంవత్సరాల జైలు, రు 25,000 జరిమానా వాహనం స్క్రాప్‌గా మార్చడం తల్లిదండ్రుల బాధ్యత పిల్లలకు వాహనాలు ఇవ్వడం పరోక్ష అపరాధం జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు. హెల్మెట్ తప్పనిసరి, సీట్ బెల్ట్ వాడటం, స్పీడ్ లిమిట్ పాటు, మద్యం/మొబైల్ ఫోన్ నిషేధం, డిఫెన్సివ్ డ్రైవింగ్. కౌన్సిలింగ్‌లో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లల రోడ్డు భద్రతను నిర్ధారించి, మైనర్ డ్రైవింగ్ పూర్తిగా ఆపుతామని ప్రతిజ్ఞ చేశారు. "అరైవ్అలైవ్ ఉద్యమంలో భాగంగా రోడ్డు మరణాలను 30 తగ్గించే లక్ష్యంతో మండల వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి

జూలపల్లి, ప్రభాతవార్త:

కాచాపూర్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం ఆవరణంలో సర్పంచ్, ఉప సర్పంచ్ దాడి మనోహర్ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మనోహర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్తగా, న్యాయ కోవిదువుగా, రాజనీతి ఆజ్ఞుడిగా, అంటరానితనం విపక్షలపై అలుపెరగని పోరాటం చేసిన, మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిరుదులను అందిపుచ్చుకున్న మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు ఇరుమల్ల లక్ష్మణ్, మహంకాళి అంతయ్య, అట్లూరి శ్రీనివాస్, కంది చొక్కారెడ్డి, అడప లక్ష్మణ్, ఆకుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని హరికృష్ణ, ఆకుల నిశాంత్, తోటపల్లి సంతోష్, ఉప్పు మోహన్, అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు, పంచాయతీ కార్యదర్శి రేవతి, గ్రామ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన పోరాటం మరువలేనిదన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను నిలబెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. భావి తరాలకు అంబేద్కర్ ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాత అని, ఆయన రూపొందించిన రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేస్తోందని తెలిపారు. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ మార్పు కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ వేడుకల్లో గోదావరిఖని ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



. ఎగోదావరిఖని ,ప్రభాతవార్త:

స్థానికంగా జిమ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాకుండా ఒక శక్తి అని కొనియాడారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు సైతం గౌరవించిన మహానేతగా అంబేద్కర్ నిలిచారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని వక్తలు స్పష్టం చేశారు. ఈ వేడుకలను నిర్వహించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని జిమ్ ఫ్రెండ్స్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

గోదావరిఖని, ప్రభాత వార్త:

స్థానిక రామగుండం మాల సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మాలెం మధు, జనరల్ సెక్రటరీ మర్రి ఐలయ్య మాట్లాడుతూ మాల కులస్తులపై విద్య, ఉద్యోగాల్లో వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు. రోస్టర్ విధానంలో 15వ స్థానంలో ఉండవలసిన అవకాశాన్ని 22వ స్థానానికి మార్చడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఐక్యతను నెలకొల్పి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అంబేద్కర్ బోధించిన "బోధించు, సమీకరించు, సాధించు" అనే సూక్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందాల భాస్కర్, రేంజర్ల రాజేష్, మాదాసి రాహుల్, గుమ్మడి కుమారస్వామి హాజరై ప్రస్తుత సామాజిక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నీలకంటి రాము, ఎలకలపల్లి సర్పంచ్ ఎరుకల అంజి, టీం జనరల్ సెక్రటరీ అందుగుల రాజేష్, సమన్వయకర్త నంది నరేష్, జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. వివిధ డివిజన్లకు చెందిన యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పెద్దకల్వల సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు అన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం, విద్య అనే మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి హక్కులను కాపాడుతూ, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసే దిశగా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని, ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా చూడటమే మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్స లక్ష్మీ శంకర్, పంచాయితీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పునరంకితం కావాలి

"పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

అంబేద్కర్ ఆశయాలను స్మరిస్తూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అజరామరమని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో రాజ్యాంగ స్ఫూర్తితో పాలన కొనసాగిస్తూ, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిలరపు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, వార్డు సభ్యులు, ఉద్యోగ బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళకు విజయవంతంగా శస్త్రచికిత్స

"పెద్దపల్లి, ప్రభాతవార్త:





ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. కమాన్పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన 36 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో జిల్లా ఆసుపత్రికి చేరుకుంది. వైద్యులు పరీక్షించగా గర్భధారణ గర్భాశయంలో కాకుండా ఫాలోపియన్ ట్యూబులో జరిగి అది పగిలిపోవడంతో ఆమె పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. హిమోగ్లోబిన్ 7 గ్రాములు, రక్తపోటు 70కి పడిపోయిన క్లిష్ట స్థితిలో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, అనేస్తేషియా డాక్టర్ స్వాతి అత్యంత నైపుణ్యంతో శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. దీనితో పాటు మరో రోగికి యూరాలజీ శస్త్రచికిత్సను డాక్టర్ సంతోష్, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రామం బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని సూపరింటెండెంట్ అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, కంటి స్కానింగ్, కంటి శస్త్ర చికిత్సలు, ఫాకో శస్త్ర చికిత్సలు, 2 డి ఎకో, లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. సేవలలో ఇబ్బందులు ఉంటే నేరుగా తనను కలవాలని సూచించారు. ఆసుపత్రిలో సానిటేషన్, వాష్ రూమ్ శుభ్రత విషయంలో ఎవరైనా డబ్బులు అడిగితే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆరఎంఓ లేదా తనను సంప్రదించాలని, ఫిర్యాదుల పెట్టెలో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు ఉచితమని, ఎవరికీ లంచం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఉద్యోగాల పేరుతో ఎవరైనా మోసం చేస్తే నమ్మవద్దని, నియామకాలు కేవలం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వారధి సొసైటీ ద్వారానే జరుగుతాయని వివరించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

**కోదాడ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు కుల సంఘాలు స్వచ్ఛంద సంఘాలు రాజకీయపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినాయి. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ప్రస్తుతం మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగం తోనే అని అంబేద్కర్ దేశానికి చేసిన సేవను స్మరించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, పలు వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...... అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని, ప్రపంచంలోకెల్లా అత్యుత్తమ రాజ్యాంగాన్ని రాసిన మహనీయులు అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు రాంబాబు, రఘువర ప్రసాద్, తమ్మనబోయిన వీరబాబు, జానయ్య



లు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. న్యాయవాద వృత్తిలో ఉన్న వారికి అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సిలివేరు వెంకటేశ్వర్లు, దేవబత్తిని నాగార్జున, మురళి, హేమలత, చింతకుంట్ల రామిరెడ్డి, వెంకటాచలం, మంద వెంకటేశ్వర్లు, హుస్సేన్, దావీదు తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవో భవన్ లో......

పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ యూనిట్ అధ్యక్షులు గడ్డం చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి హక్కులు కల్పించిన మహనీయుడు అన్నారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ ఆధ్వర్యంలో......

ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు, కౌన్సిలర్లు జిల్లేపల్లి నాగేశ్వరరావు వంగూరి గోపి మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి బాణాల అబ్రహం కందుకూరి నాగేశ్వరరావు బొల్లెపోగు స్వామి కర్ల కాంతారావు, పంది కళ్యాణ్ , పిడమర్తి బాబురావు, చింత వినయ్ ఏర్పుల చిన్ని, సోమపంగు శ్రీను, మహేష్ కుదుముల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పబ్లిక్ క్లబ్ లో........

పబ్లిక్ క్లబ్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కత్రం సీతారాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోటు రంగారావు, పైడిమర్రి సత్యబాబు, ఉపాధ్యక్షులు గుండపునేని సత్యనారాయణ,తోట రంగారావు, సంయుక్త కార్యదర్శి కోటమర్తి విద్యాసాగర్, వంగవేటి గురునాథం, ఎ.శేషగిరి రావు, ఇ.మునీంద్రా రెడ్డి ,కె.బాబు, శివాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఈ ఎఫ్, ఎం జె ఎఫ్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యలమర్తి రాము మాదిగ కొండపల్లి ఆంజనేయులు మాదిగ పిడమర్తి గాంధీ మాదిగ , తోటపల్లి నాగరాజు, చీమ శేఖర్ మాదిగ, ఎర్పుల ప్రకాష్ నారాయణ, గంధం కోటయ్య, కుర్రీ నాగరాజు, ఎర్పుల శ్రావణ్, మాతంగి కళ్యాణ్, సోమపంగు బాబు, బొర్రా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మునగాల ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మునగాల , కలకోవ ,నేలమర్రి తాడువాయి, విజయరావపురం, నరసింహుల గూడెం గణపవరం, తిమ్మారెడ్డి గూడెం మాధవరం ,ఆకుపాముల, ముకుందాపురం, బరాకత్ గూడెం తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమానత్వమైన హక్కును కల్పించి రూపొందించిన రాజ్యాంగ నిర్మాతకు రుణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రామారావు, ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, పలు పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ,బుర్రి శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, శ్రీను, గురవయ్య, లింగయ్య, వెంకన్న, రామయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నరసయ్య మృతి బాధాకరం



**౧ అనంతగిరి ఏప్రిల్ 14 ప్రభాత వార్త:** గరిడేపల్లి నరసయ్య మృతి బాధాకరమని సర్పంచ్ గోపతి లలితమ్మ అన్నారు.మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన గరిడేపల్లి నరసయ్య (70) ఆంధ్ర చిల్లకల్లు సమీపంలోని ఓ మామిడి తోటలో కపాల దారిగా పని చేస్తున్నాడు.సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందారు.ఈ మేరకు నరసయ్య ప్రార్థివదేహాన్ని సర్పంచ్ గోపతి లలితమ్మ సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సందర్భంగా సర్పంచ్ లలితమ్మ మాట్లాడుతూ గ్రామంలో సుపరిచితుడిగా అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యతగా పిలిచేవాడని అన్నారు.వృత్తిరీత్యా చాకలిగా గ్రామంలో తను చేసిన సేవలు మరువలేనివన్నారు.నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఆమె వెంట 1వార్డు మెంబర్ గోపతి లక్ష్మణ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామినేని పూర్ణచంద్రరావు ఉన్నారు.

# అంబేద్కర్ అందరివాడు : మంత్రి శ్రీధర్‌బాబు

### మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాతవార్త ;** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని కులాలకు, వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అంబేద్కర్ జయంతిని



పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళుల ర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదుఅని అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి వారు అని ఆయన తెలిపారు. మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని. మా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని కోరుకుంటున్నాం అని అన్నారు. గత 10 సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావే శానికి మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పలువురు ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం మంత్రి శ్రీధర్ బాబు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని మున్సిపాలిటీ పరిధిలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన ఎంపీపీఎస్ జెబీఎస్ మంథని పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



పాఠశాల పరిసరాల్లో విద్యార్థి, విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సం బంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఎంఈఓ లక్ష్మి తో పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో నాగపూరి రాజు గౌడ్...

## అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన...

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలం గుండెడు గ్రామానికి చెందిన భవిష్య సేవా ట్రస్ట్ చైర్మన్ నాగపూరి రాజు గౌడ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకల సందర్భంగా!!ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్ఐ మధు, గ్రామ పెద్దల సమక్షంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండేడు గ్రామపంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరో వార్డులో మసీద్ అభివృద్ధి పనుల కోసం 20,000 రూపాయల చెక్ అందజేశారు. భీంపేల్లి గ్రామానికి చెందిన రేణుక ఎల్లమ్మ టెంపుల్ కి మ్యూజిక్ సిస్టం అందజేశారు. గుండేడు ఎస్సీ కాలనీలోని కమిటీ హాల్ కోసం కరెంట్ వైరింగ్ కోసం 5,000 రూపాయలు నాగపూర్ రాజు గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నవీన్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిపిన గొప్ప నాయకుడు, భారత రాజ్యాంగ నిర్మాత సేవలను కొనియాడారు. భారతరత్న అంబేద్కర్135వ జయంతి వేడుకల సందర్భంగా రాజు గౌడ్ చేసిన సేవలను ప్రశంసించారు. మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని, గ్రామల ప్రజలకు సేవ చేయడానికి ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ మేకల సునీత రవి, ఉప సర్పంచ్ మురహరి లక్ష్మీ ్మ నారయణ, మాజీ ఎంపీపీ లాండిగే లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ ఉపాసి తిరుపతిరావు, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా హనుమత్ సువర్చల కళ్యాణ మహోత్సవం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణంలోని సత్యసాయి మందిరంలో హనుమత్ సువర్చల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా సత్యసాయి మందిరంలో శ్రీ సనాతన భాగవత భక్త



సమాజం వారిచే 395 వ దేవతామూర్తుల మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు మంగళవారం హనుమత్ సువర్చల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో హనుమత్ సువర్చల కళ్యాణాన్ని వీక్షి ంచి దేవతమూర్తులను దర్శించుకోని మొక్కులు చెల్లించు కున్నారు. ఆనంతరం వేద బ్రాహ్మణోత్తములు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మూడు రోజులు భక్తులందరికీ చక్కటి వసతి సౌకర్యం కల్పించి మధ్యాహ్నం అన్నప్రస్నాద అందజేసినట్లు తెలియజ శారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం నిర్వహించిన మూడు రోజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల ప్రతిఫలం ప్రతి ఒక్కరికి అందాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల వివిధ జిల్లాల అధ్యక్షులు , సమితి యువ సమన్వయకర్త సాయి మాధురి, సాయి సత్య శ్రీసాయి నిత్యశ్రీ భక్తులు సాయి సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

## వల్భాపూర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ.

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణ వంక మండల కేంద్రంతో పాటు మండలములోని ఎలబాక,పోతిరెడ్డి పల్లి,గంగారం ,కొండపాక తో పాటు తదితర గ్రామాల్లో మంగళ వారం అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్



దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,పోతిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ గజ్జెల్ల మొగిలయ్యచితపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. కాగా ఎలాబాక, గ్రామము లో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం,గ్రామ కార్యదర్శి ఐలోని,మాజీ ఉప సర్పంచ్ ఊ ట్ల దేవయ్య,కొండపాక లో సర్పంచ్ వీరస్వామి,దళిత నేతలు ,గంగారం లో సర్పంచ్ సంధ్య తో పాటు దళిత నేతలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కాగా ఎలాబాక లో మాజీ ఉప సర్పంచ్ దేవయ్య ఆధ్వర్యములో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు అఖిల అశోక్, కసిపాక లోక,స్టీఫెన్, కొయ్యడ జాన్,మాడ కిషన్ రెడ్డి,మాడ శ్రీనివాస్ రెడ్డి,ముత్యాల శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..వల్భాపూర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ.......వీణ వంక మండల కేంద్రంలో నీ వల్భాపూర్ గ్రామములో మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నూ తనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహా న్నీ స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి,గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి,ఉప సర్పంచ్ నామని విజేందర్ తో పాటు అంబేద్కర్ సంఘ బాధ్యులు ఆవిష్కరించారు .

## సెల్ ఫోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ ఐసిడిఎస్ పరిధిలోని వివిధ మండలాల లో పనిచేసే



అంగన్ వాడి టీచర్లకు మంగళవారం హుజురాబాద్ కేసీ క్యాంపు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడి టీచర్లు ప్రతిభావంతంగా పనిచేస్తున్నారని, వారి కృషి గొప్పదన్నారు. సెల్ ఫోన్ల ద్వారా వారి సేవలు మరింత వేగవంతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓ సరస్వతి, హుజురాబాద్ ఐసిడిఎస్, సిడిపిఓ మరాటి సుగుణ, హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల అంగన్ వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 137వ యంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పినపాకలో సర్పంచ్ గుర్రం శ్రీను ఆధ్వర్యంలో యువకులు ద్విచక్ర వాహనాల ర్యాలి నిర్వహించి,





అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేద్కర్ నగర్‌లో సర్పంచ్ మర్సకట్ల ఇందిర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు, ఎంఈఓ, ఉప సర్పంచ్ మర్సకట్ల బాబు ఆధ్వర్యంలో నివాళుల ర్పించారు. గ్రామపంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు పాల్గొన్నారు. అన్నారుగూడెంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్‌రావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

## చలివేంద్రం ప్రారంభం ప్రారంభించిన సర్పంచ్ పెరిక

**తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

తల్లాడ మేజర్ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ప్రారంభించారు. మంగళవారం తహశీల్దార్ టి.





కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు, డిప్యూటి తహశీల్దార్, కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డికు, ఎంపిడిఓ శ్రీధర్‌రాజు లకు మంచి నీళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో బాటసారులకు, ప్రయాణీకులకు ఎంతో ఉపయోగప డుతుందని, పంచాయితీ సిబ్బంది ప్రజలకు ఇబ్బంది కలగకుండా చలివేంద్రంకు వచ్చే వారికి త్రాగు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, ఈఈ పుష్పలత, ఏఈ సింధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకై అందరు కృషి చేయాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలని, అరైవ్... అలైవ్ కార్యక్రమం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక భాగంగా ప్రజలతో ఆయన రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం ఒకరి బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. వేగ పరిమితి వాహనాన్ని నిర్దేశించిన వేగ పరిమితిలోనే నడపాలని, అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణం అని, హెల్మెట్, సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, మద్యం మత్తులో వాహనం నడపడం ప్రాణాపాయానికి దారితీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సువాసిని, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ ఏసిపి మాధవి, సిఐ కరుణాకర్, ఎంఈఓ శ్రీనివాస్, ఆడెపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలతో చెక్కపల్లిలో జయంతి వేడుకలు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త**

వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ ్మ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కాదాసు అనిల్ , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడపల్లి అభిలాష్, సంగం అధ్యక్షులు శ్రీ సింగారపు నరేష్, పంచాయతీ కార్యదర్శి చందన, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. సమానత్వం,



విద్య, హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో, అంబేద్కర్ జయంతి శుభాకాంక్షల మధ్య స్ఫూర్తిదాయక వాతావరణంలో ముగిసింది

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**చందుర్తి ప్రభాతవార్త**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో వాస్త్సాల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రక్త దాన శిబిరం నిర్వహించారు, సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి ప్రత్యేక వైద్యాధికారి తోకల శరత్ కుమార్ క్యాంప్ ఇన్చార్జిగా వ్యవహరించారు, ఈ సందర్భంగా 25 మంది రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించి రక్తదాన శిబిరం నిర్వహించిన ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు,ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హరి



ప్రసాద్ ,రమ్య , వరుణ్, నిఖిత స్థానిక నాయకులు, ఫౌండేషన్ సభ్యులు సుధాకర్,ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు ప్రశంస పత్రాలను అందజేశారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత శిక్షణ

**చందుర్తి ఏప్రిల్ 14: ప్రభాతవార్త**

మహిళల ఆర్థిక సావలంబన కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు కీలకమని ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ దీప అన్నారు,చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్, జీ యంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని డాక్టర్ చెన్నమనేని దీప వికాస్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సాధికారతకు విద్య, నైపుణ్యాభివృద్ధి ఎంతో ముఖ్యమన్నారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి పొందడానికి కుట్టు వంటి నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు కీలకమని,ప్రతి మహిళ ఒక నైపుణ్యం నేర్చుకుంటే కుటుంబ స్థాయి మెరుగవుతుందన్నారు.కుట్టు శిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయన్నారు.మహిళలు స్వతంత్రంగా నిలబడటం సమాజ అభివృద్ధికి దారి తీస్తుందన్నారు.ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని రెండు నెలలు అందరూ సద్వినియోగం చేసుకుని కుట్టు నేర్చుకుని ఉన్నతంగా



జీవించాలని ఆమె ఆకాంక్షి ంచారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ ప్రతిభను చాటాలని సూచించారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వం, విద్యా ప్రాధాన్యత మార్గాన్ని అందరూ అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అసని పర్తి శోభారాణ సుధాకర్ ఉసర్పంచ్ మ్యాకల జలందర్,జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఇంచార్జ్ మహేష్, బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్,జిల్లా ఉపాధ్యక్షులు, మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, సిరికొండ శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షులు రాజశేఖర్, కిషన్, సాగర్, కూసుంబ లింగారావు, పగడే శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్‌లో ఘోరం..

**. వృద్ధురాలి గొంతు కోసి కిరాతకంగా హ!య**

**రెండు రోజుల క్రితమే జరిగినట్లు అనుమానం**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఒంటరిగా ఉంటున్న ఓ వృద్ధురాలిని గుర్తు తెలియని దుండగులు గొంతు కోసి అతి కిరాతకంగా హతమార్చారు. స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సిరిసిల్ల పట్టణంలోని 24వ వార్డు రాజీవ్ నగర్ నివాసి అయిన కోన లక్ష ్మమ్మ (85) తన నివాసంలో ఒంటరిగా ఉంటున్నారు. మంగళవారం ఆమె కుమారుడు తల్లిని చూసేందుకు ఇంటికి రాగా, లోపల కనిపించిన దృశ్యం చూసి నిర్ఘాంతపోయాడు. లక్ష ్మమ్మ రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. దుండగులు ఆమె గొంతును కత్తితో కోయడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.హత్యాకాంహత్య జరిగిన తీరు చూస్తుంటే దుండగులు ఎంత కిరాతకంగా వ్యవహరించారో అర్థమవుతోంది. గదిలోని గోడలపై రక్తం చిమ్మి ఉండటం చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మృతదేహం అప్పటికే కుళ్లిపోయి దుర్వాసన వస్తుండటంతో, ఈ హత్య సుమారు రెండు రోజుల క్రితమే (ఆదివారం రాత్రి లేదా సోమవారం తెల్లవారుజామున) జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.సమాచారం అందుకున్న పట్టణ సీఐ శ్రీనివాస్ వెంటనే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్ నిపుణులు మరియు డాగ్ స్క్వాడ్ బృందాలను పిలిపించి ఆధారాలు సేకరించారు.ఇది దొంగతనం కోసం జరిగిన హత్యేనా లేక పాత కక్షలు ఏవైనా ఉన్నాయా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.సంఘటనా స్థలంలో కీలక ఆధారాలు సేకరించాం. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశాం. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**త్రిపురారం,ఏప్రిల్ 14. ప్రభాతవార్త:.**

మండల కేంద్రంతో పాటు, మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామం లో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మంగళవారం తహశీ ల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు. ఆమె ఈ సందర్భంగా ధాన్యం రాసు లను పరిశీలించి రైతులు, నిర్వాహకులతో మాట్లాడారు. మండలంలోని మూడు పా క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు ఐకెపి ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున రైతులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు 17!! లోపు తేమ, తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. సకాలంలో కాంటాలు వేసి ఎగుమతులు, దిగుమతులను పర్యవేక్షి ంచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రైతులు నిర్వాహకులకు సహకరించి తమ దాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకుని కాంటాలు వేసేంతవరకు వారి బాధ్యత ని, నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోప్యా డి క్లీనర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఎం ఆ ర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, సీఈఓ గోవర్ధన్ సిబ్బంది నాగయ్య తదితరులున్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నివాళులు

**తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



మండలంని శిల్గాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కమ్మంపాటి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్స వాలలో పాల్గొని, నివాళులు ఆర్పించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ త్యాగఫలం మనమందరం ఈ రోజు అనుభవిస్తున్న హక్కులు మరియు స్వేచ్ఛ వాయువులు. దళిత బహుజన వర్గలా అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పునరాంకీంతం కావాలని పిలుపునిచ్చిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ఈ కార్యక్రమంలో, గ్రామ పంచాయతి సెక్రటరీ, మాజీ సర్పంచ్. తుడం రమణ ముత్తయ్య, వార్డు మెంబర్స్ కమ్మంపాటి పుల్లయ్య, తాడూరి రాజయ్య, వెంకన్న, చిమట వెంకన్న యాదవ్, ఎరుకల లలిత, డీలర్ నరసింహ, బొడ్డుపల్లి నరసింహ్మ చారి, కొర్రపిడత మల్లయ్య యాదవ్, వల్లందాస్ సైదులు గౌడ్, బుర్రి వెంకన్న యాదవ్, ఎర్ర సముద్రం చైర్మన్ చింతకాయల శ్రీను,హెల్పేర్ వెంకటయ్య, మోలానా,డేవిడ్ రాజు,బొమ్మపాల జనార్ధన్, మహిళలు, గ్రామ పెద్దలు, చిన్నారులు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 14**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జానారెడ్డి మాట్లాడారుఅంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ మానస స్వర్ణ సుమన్,వైస్ చైర్మన్ రాజా ప్రసాద్,వివిధ వార్డుల కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,మంద గౌతమి,పాయార్డు బాబురావు,ఆంగోతు చందులల్,మైలపల్లి జానకి,నకిరేకంటి రమణ,వి వినిష,పగడాల నాగరాజు,పట్టణ ఓబీసీ నాయకులు జంగన్న,మైనార్టీ నాయకులు ముజీబ్,యం వెంకటేష్,నకిరేకంటి సైదులు,కోదండరావ్, పాండు,చుక్క ప్రభాకర్,మర్రి నరేందర్, భూపతి రవి,పోలేని యాదగిరి ఆదాసు విక్రమ్,నక్క కిశోర్,అందుగుల రాజీవ్‌రాహుల్,పెరిపోగు రాజేష్,కొమ్ము ఉదయ్‌వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు